


# భారత్ ప్రతినిధి

తెలుగు దిన పత్రిక








సంపుటి: 3 సంచిక: 312 పేజీలు: 8 సంపాదకులు: రోళ్ళ రఘునాథ్ రెడ్డి ప్రచురణ: గుంటూరు శుక్రవారం, 04 సెప్టెంబర్ 2026 వెల: 2 రూ/- RNI No: APTEL/2023/88990

VOLUME: 3 ISSUE: 312 PAGES: 8 EDITOR: ROLLA RAGHUNATH REDDY PUBLISHED: GUNTUR FRIDAY, 04 SEPTEMBER 2026 PRICE: 2 Rs/- BHARATH PRATHINIDHI


# మరింత పెరిగిన నేపాల్ మృతుల సంఖ్య

**1,252 మంది ఆకస్మిక వరదల్లో మృతి**

**ఇంకా దొరకని 4,800 మంది ఆచూకీ**



న్యూఢిల్లీ: నేపాల్ ప్రకృతి విలయంలో మృతుల సంఖ్య ఏకంగా 1,252కి చేరింది. విపత్తు జరిగి వారం రోజులు దాటినా వేలాది మంది ఆచూకీ ఇంకా తెలియరాలేదు. అదే సమయంలో ప్రభావిత ప్రాంతాల నుంచి మరిన్ని మృతదేహాలను అధికారులు వెలికితీశారు. నేపాల్ పోలీసులు విడుదల చేసిన గణాంకాల ప్రకారం చిత్వాన్ జిల్లాలో 355, నవల్‌పరాసి తూర్పులో 218, నవల్‌పరాసి పశ్చిమంలో 208, నువాకోట్ జిల్లాలో 177 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా రసువా జిల్లాలో 127, గోర్ఖాలో 69, ధాడింగ్‌లో 60, తహనులో 38 మృతదేహాలను వెలికితీశారు. మరోవైపు నేపాల్ సైన్యం నేతృత్వంలోని సంయుక్త సహాయక బృందాలు గురువారం తొమ్మిదో రోజు కూడా తమ గాలింపు, సహాయక చర్యలను కొనసాగించాయి. దాదాపు 4,800 మందికి పైగా గల్లంతయ్యారని అధికారులు వెల్లడించారు. సహాయక చర్యల్లో 11,993 మందిని రక్షించినట్లు తెలిపారు. వరద బీభత్సం సృష్టించిన ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. శిథిలాలు తొలగిస్తున్న కొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి. గుర్తుపట్టలేనతంగా ఉన్న మృతదేహాలను ఐచీూ పరీక్షలకు పంపుతున్నారు. నిర్ధరించిన వాటిని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారు. 1,113 మృతదేహాల పోస్టుమార్టం, న్యాయపరమైన ప్రక్రియలను పూర్తి చేశామని నేపాల్ పోలీసులు వెల్లడించారు. గుర్తుతెలియని 911 మృతదేహాల వెబ్‌సైట్‌లో ఉంచారు. గల్లంతైన తమవారు ఇక తిరిగిరారని భావించిన కుటుంబ సభ్యులు పశు పతి ఆర్యఘాట్ వద్ద ప్రతీకాత్మక దహన సంస్కారాలు నిర్వహించారు. వరదల్లో కొట్టుకుపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆశిస్తూ ప్రార్థనలు చేస్తున్నారు. మరోవైపు నువాకోట్‌లోని బిదూర్‌లో వరద వల్ల రోడ్లు కొట్టుకుపోగా నేపాల్ ఆర్మీ త్రిశూలీ నదిపై తాత్కాలికంగా జిప్‌లైన్ ఏర్పాటు చేసింది. జిప్‌లైన్ ద్వారా ప్రజల్ని నదికి ఒకవైపు నుంచి మరోవైపు తరలిస్తోంది. విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో 21,314 మంది భద్రతా సిబ్బంది ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. అయితే, భోటేకోశీ, త్రిశూలీ నదులపై ఉన్న జల విద్యుత్ ప్రాజెక్టుల భూగర్భ సొరంగాల్లో భారీగా బురద పేరుకుపోవడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. సొరంగాల మార్గాలు కూడా ఎక్కడున్నాయో గుర్తించడం కష్టంగా ఉందని అధికారులు చెబుతున్నారు. వివిధ హైడ్రోపవర్ ప్రాజెక్టుల నుంచి 947 మంది కార్మికులు గల్లంతయ్యారు. ప్రాణాలతో ఉన్నవారిని రక్షించేందుకు అన్నివనరులు వాడుతున్నామని నేపాల్ హోంమంత్రి సుడాన్ గురుంగ్ తెలిపారు.

# పాత ప్రాజెక్టులపై క్రెడిట్ కొట్టే యత్నం

**వైఎస్సార్ హయాంలోనే 79 శాతం పూర్తి**

**ప్రజాధనంతో ప్రభుత్వం పబ్లిసిటీ స్టంట్లు**

**కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శలు**



అమరావతి: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం కొత్తగా పనులేమీ చేపట్టకుండా, కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమవుతోందని విమర్శించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఆయన స్పందించారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పంపుల ద్వారా నీటిని ఎత్తిపోస్తూ, వాటిని పోలవరం ప్రాజెక్టు జలాలుగా చూపిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రచారం చేసుకుంటున్నారని జగన్ విమర్శించారు. పురుషోత్తపట్నం పంపులు కానీ, పోలవరం ఎడమ ప్రధాన కాలువ కానీ ప్రస్తుత ప్రభుత్వం నిర్మించినవి కావని ఆయన స్పష్టం చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే పోలవరం ఎడమ కాలువకు సంబంధించి 79 శాతం పనులు పూర్తయ్యాయని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. క్షేత్రస్థాయిలో కొత్తగా ఎటువంటి పనులు చేపట్టకుండా, గతంలో పూర్తయిన ప్రాజెక్టుల ద్వారా లబ్ధి పొందాలని ప్రభుత్వం ఆరాటపడుతోందని జగన్ ఆక్షేపించారు. ప్రజాధనంతో ప్రాజెక్టుల వద్ద ప్రచార కార్యక్రమాలు, పబ్లిసిటీ స్టంట్లు నిర్వహించడం అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు.



# ప్రజల్లోకి వాస్తవాలు తీసుకెళ్ళండి

**నీళ్లపై గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారం**

**స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీగా ముందుకు**

**23 మున్సిపాలిటీల్లోనూ ఎన్నికలు జరిగేలా చర్యలు**

**అన్ని ఎన్నికల్లో కూటమి విజయం సాధించాలి**

**అందుకు ఇంఛార్జ్? మంత్రులు బాధ్యత తీసుకోవాలి**

**సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి**

**ఎల్‌నినో పరిస్థితులపై కేంద్రానికి లేఖ రాస్తాం**

**జీఎస్‌డీపీ తగ్గకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు**

**పశుగ్రాసానికి ఎలాంటి కొరత లేకుండా చూడాలి**


**సీడ్ బాల్స్ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి**

**మంత్రివర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు వెల్లడి**

**అజెండా అంశాలు, తాజా పరిణామాలపై సమీక్ష**

**సహచర మంత్రులతో సుదీర్ఘంగా చర్చించిన సీఎం**

అమరావతి, మంత్రివర్గ సమావేశంలో అజెండా అంశాలు ముగిశాక తాజా పరిణామాలపై సీఎం చంద్రబాబు సహచర మంత్రులతో సుదీర్ఘంగా చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ఈ సంవత్సరంలోనే పూర్తి చేసి, వచ్చే ఏడాదికి ఎలాంటి ఎన్నికలు మిగలకుండా కోర్టు సమస్యలను పరిష్కరించుకుదామని చంద్రబాబు స్పష్టం చేశారు. 100 మున్సిపాలిటీలతో పాటు కోర్టు పరిధిలో ఉన్న 23 మున్సిపాలిటీల్లోనూ ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించేలా ఇంఛార్జ్? మంత్రులు బాధ్యత తీసుకోవాలని చంద్రబాబు సూచించారు. అదేవిధంగా జిల్లాల్లో జటిలమైన సమస్యల పరిష్కారానికి ఇంఛార్జ్? మంత్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పరిష్కారం కాని అంశాలను సంబంధిత శాఖ మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆదేశించారు. నరసాపురంలో ప్రజల ఆధీనంలో ఉన్న ఆరు వేల ఎకరాలకు రెండు నెలల్లో పట్టాలు ఇవ్వాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి భూములను గుర్తించి అర్హులకు పట్టాలు మంజూరు చేయాలని ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులపై వివరాలతో ఇవాళే కేంద్రానికి లేఖ రాస్తామని చంద్రబాబు తెలిపారు. గత 30 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా ఈసారి వర్షపాతం లోటు నమోదైందని చెప్పారు. అన్నమయ్య జిల్లాలో 76 శాతం, ప్రకాశం జిల్లాలో 70 శాతం లోటు ఉందన్నారు. దేశవ్యాప్తంగా సగటు వర్షపాతం లోటు 14 శాతం ఉంటే ఏపీలో 52 శాతం ఉందని వివరించారు. ప్రతి నెలా క్షేత్రస్థాయి పరిస్థితులను కేంద్రానికి నివేదించాలని ముఖ్యమంత్రి సూచించారు. తాగునీటికి ఎంతైనా ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. అవసరమైన ప్రాంతాలకు తాగునీటిని రవాణా చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అవకాశమున్న చోట నీటి నిల్వలు పెంచాలని, భూగర్భ జలాల పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అవసరమైతే అదనపు బోర్లకు అనుమతించాలని సూచించారు. వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల్లో జీఎస్‌డీపీ తగ్గకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశాలిచ్చారు. పశుగ్రాసానికి ఎలాంటి కొరత లేకుండా చూడాలని, సీడ్ బాల్స్ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రతి మంత్రివర్గ సమావేశంలో ఎల్‌నినో ప్రభావం, క్షేత్రస్థాయి పరిస్థితులపై సమీక్షించాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు విపత్తు నిర్వహణ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు పొందే అన్ని అవకాశాలను పరిశీలించాలని చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను కేంద్రానికి ఎప్పటికప్పుడు నివేదిస్తూ అవసరమైన సహాయం పొందేందుకు చర్యలు తీసుకోవాలని సూచన చేశారు. లాశయాల్లో నీరు ఉన్నప్పటికీ పంటలకు నీరు ఇవ్వడం లేదంటూ వైఎస్సార్సీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టి వాస్తవాలను ప్రజలకు వివరించాలని సీఎం సూచించారు. వెలిగొండ, పోలవరం ఎడమ కాలువకు నీటి విడుదలపైనా దుష్ప్రచారం జరుగుతోందని చెప్పారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రతి మంచి పనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మంత్రులు, పార్టీ శ్రేణులు నిత్యం ప్రజల్లో ఉంటూ వాస్తవాలను వివరించాలని సూచించారు గ్రౌండ్‌వాటర్ డేటాను అందుబాటులో ఉంచి రైతు సేవా కేంద్రాల ద్వారా అన్నదాతలకు అవసరమైన సమాచారాన్ని అందించాలని చంద్రబాబు ఆదేశించారు. వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించే కార్యక్రమంలో అందరినీ భాగస్వాములను చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో ప్రచారమయ్యే అవాస్తవాల ప్రభావానికి నేటి తరం లోనుకాకుండా వాస్తవాలను ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వం కూడా చురుగ్గా వ్యవహరించాలన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు నిరంతరం పర్యవేక్షించాలని చంద్రబాబు ఆదేశించారు. రైతు బజార్లలో బియ్యాన్ని తక్కువ ధరకు అందిస్తున్నట్లు నాదెండ్ల మనోహర్ వివరించారు. మిగిలిన నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. సూర్యఘర్ పథకం వినియోగంలో నాలుగో స్థానంలో ఉన్న ఏపీని మొదటి స్థానానికి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించారు. రాష్ట్రంలో కనీసం 20 లక్షల కనెక్షన్లు వినియోగంలోకి వచ్చేలా చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. దేశవ్యాప్తంగా కోటి కనెక్షన్లకు సబ్సిడీ ఇస్తున్న నేపథ్యంలో మెజార్టీ సబ్సిడీ ఆంధ్రప్రదేశ్?కు దక్కేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెలిగొండ ప్రాజెక్టు, పోలవరం ఎల్‌ఎంసీ ప్రారంభించిన సందర్భంగా మంత్రులు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘనంగా గౌరవం తెలిపారు. కేబినెట్ హాల్‌లోకి ఆయన అడుగుపెట్టగానే మంత్రులంతా లేచి నిలబడి చప్పట్లతో అభినందించారు. రెండు ప్రాజెక్టుల ప్రారంభం సందర్భంగా సీఎంకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు స్టాండింగ్ ఓవేషన్‌తో అభినందనలు తెలిపారు




# కొండూరు కిడ్నీ బాధితుల జీవితాల్లో కొత్త ఆశలు నింపిన పవన్

ఎ.కొండూరుకు జేజేఎం-అమరజీవి జలధారలు

ఉద్దానం తరహా సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు

గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన ప్రాజెక్టుకు ప్రాణం పోసిన ఉప ముఖ్యమంత్రి

26 నెలల కాలంలో రూ. 49.94 కోట్ల పనులు పూర్తి

38 ఆవాసాల పరిధిలో 130 కిలోమీటర్ల పైప్‌లైన్

ఇంటింటికీ కుళాయిలతో దాదాపు 75,000 మందికి స్వచ్ఛమైన తాగునీరు







# పచ్చదనమే భావి తరాల భద్రతకు పునాది

-పర్యావరణ పరిరక్షణకు 20 ఏళ్ల ప్రణాళికతో ముందుకు సాగాలి

-తాటి చెట్లు, మడ అడవులతో తీర ప్రాంతాల రక్షణ

-పర్యావరణ పరిరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చాలి

-సూర్యలంక బీచ్ లో విద్యార్థులతో కలిసి తాటి మొక్కలు నాటిన నాగబాబు

# రైతుల కోసం పాదయాత్ర చేస్తా







కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఈ సీజన్‌లో నీటిని విడుదల చేసే అవకాశం పూర్తిగా ఉన్నప్పటికీ ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ వ్యవసాయ రంగం దేశానికే ఆదర్శంగా నిలిచిందని కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ అన్నపూర్ణగా, ధాన్య భాండాగారంగా మారిందని అన్నారు. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా వరి ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిచిందని, తెలంగాణ రైస్ బౌల్‌గా పేరుగాంచిన మిర్యాలగూడ పచ్చని మాగాణాలతో కళకళలాడిందని తెలిపారు. కానీ నేడు అదే ప్రాంతంలో రైతులు తమ పంటలకు నీళ్లు కావాలని ధర్నాలు చేయాల్సిన పరిస్థితి రావడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. మిర్యాలగూడ మాత్రమే కాకుండా హుజూర్‌నగర్, నాగార్జునసాగర్, కోదాడ, సూర్యాపేట, నల్లగొండ, నకిరేకల్ సహా సాగర్ ఎడమ కాలువ కింద ఉన్న రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉందన్నారు.కేసీఆర్ పాలనలో ధీమాగా వ్యవసాయం చేసిన రైతులు నేడు పంటలు ఎండిపోతుంటే నీళ్లు వస్తాయో రావో తెలియని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికలకు ముందు రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు.రెండు లక్షల రుణమాఫీ, రైతులకు పెరిగిన ఆర్థిక సాయం, కౌలు రైతులకు మద్దతు, పంటలకు బోనస్ వంటి హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు వాటిని విస్మరించిందని ఆరోపించారు. అడ్డగోలుగా హామీలు ఇచ్చి రైతులను మభ్యపెట్టారని మండిపడ్డారు. రైతులు కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే నేడు మోసపోయామని భావించే పరిస్థితి వచ్చిందని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారి కళ్ల ముందే పంటలు ఎండిపోతున్నా స్పందించడం లేదని విమర్శించారు.సాగర్ ఎడమ కాలువ రైతుల సమస్య కోసం 2003లో కేసీఆర్ చేపట్టిన కోదాడ-హాలియా పాదయాత్రను కేటీఆర్ గుర్తుచేశారు.అప్పటి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి రైతులకు నీరు విడుదల చేయించడంలో కేసీఆర్ విజయం సాధించారని చెప్పారు. అదే పోరాట స్ఫూర్తితో ఇప్పుడు మరోసారి రైతుల కోసం పాదయాత్రకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు.నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో సాగర్ ఆయకట్టు రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు, నీటిపారుదల శాఖ రైతుల ఆవేదనను అర్థం చేసుకుని వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.రైతులను అనిశ్చితిలో ఉంచకుండా పంటలను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ౖతులకు అండగా కేసీఆర్ ఉన్నారని, బీఆర్ఎస్ మొత్తం రైతాంగం పక్షాన నిలుస్తుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. అసెంబ్లీలోనూ రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, అక్కడ సమాధానం రాకపోతే ప్రజాక్షేత్రంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు."రైతుల కళ్ల ముందే పంటలు ఎండిపోతుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. నీళ్లు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి ప్రభుత్వం స్పందించకపోతే కేసీఆర్ స్ఫూర్తితో రైతన్నలతో కలిసి పాదయాత్ర చేసి వారి హక్కుల కోసం పోరాడతాం" అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

భారీ ర్యాలీ :మిర్యాలగూడలో నిర్వహించిన రైతు ధర్నాకు హాజరయ్యేందుకు వచ్చిన కేటీఆర్ కు ఆ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద నుంచి ఎన్ఎస్పి క్యాంపు బహిరంగ సభ స్థలం వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు భారీగా తరలిరావడంతో వీధులన్నీ గులాబీ మయమయ్యాయి. బహిరంగ సభలో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, అధ్యక్షులు రవీంద్ర కుమార్, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, కంచర్ల భూపాల్ రెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, నాయకులు అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, బడుగుల లింగయ్య, చిరుమర్తి లింగయ్య, బండ నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ యువ నాయకులు నల్లమోతు సిద్దార్థ, చాడ కిషన్ రెడ్డి, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి, అన్న బీమోజు నాగార్జున చారి తదితరులు పాల్గొన్నారు.

# టిపిఎస్‌కు కోట్ల ఆస్తులు.. 8 ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు





సూర్యాపేట సెప్టెంబర్ 3 మనసాక్షి

ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలపై సూర్యాపేట మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి వి. సోమయ్యపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసు నమోదు చేసింది. నల్గొండ రేంజ్ ఏసీబీ అధికారులు గురువారం సోమయ్య నివాసం, కార్యాలయంతో పాటు ఆయన బంధువులు, సహచరులకు సంబంధించిన మరో ఏడు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు.ఈ మేరకు ఏసీబీ అధికారికంగా వివరాలు వెల్లడించింది.సోదాల్లో పలు ఆస్తులకు సంబంధించిన కీలక పత్రాలను ఏసీబీ అధికారులు గుర్తించారు. ఇందులో సూర్యాపేట జిల్లాలో 3 ఎకరాల 3 గుంటల వ్యవసాయ భూమి, సూర్యాపేట, హయత్‌నగర్ పరిధిలో ఐదు నివాస ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. వీటిలో ఒక జీ౦1 భవనం, ఒక జీ౦2 భవనం, ఒక జీ౦4 భవనం, ఒక పెంట్‌హౌస్, రెండు గ్రౌండ్‌ఫ్లోర్ ఇళ్లు ఉన్నాయి.

అలాగే సూర్యాపేట పరిధిలో ఎనిమిది ఓపెన్ ప్లాట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గుర్తించిన ఆస్తుల మార్కెట్ విలువ అధికారిక విలువ కంటే చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఏసీబీ పేర్కొంది.

**బంగారం 709 గ్రాములు.. వెండి 1,750 గ్రాములు**

సోదాల్లో రూ.4,63,990 నగదు, బ్యాంకు ఖాతాల్లో రూ.13 లక్షల నిల్వలు గుర్తించారు. అదేవిధంగా 709 గ్రాముల బంగారు ఆభరణాలు, 1,750 గ్రాముల వెండి ఆభరణాలు లభించాయి. వీటి విలువ సుమారు రూ.20 లక్షలుగా అంచనా వేశారు.సోమయ్యకు చెందిన రెండు నాలుగు చక్రాల వాహనాలు, మూడు ద్విచక్ర వాహనాలు కూడా గుర్తించారు. వీటి విలువ సుమారు రూ.25.20 లక్షలుగా అధికారులు పేర్కొన్నారు. ఇంట్లోని గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువుల విలువ సుమారు రూ.11 లక్షలుగా అంచనా వేశారు.

**రూ.49 లక్షల గోల్డ్ లోన్**

బంగారాన్ని తాకట్టు పెట్టి బ్యాంకు ద్వారా సుమారు రూ.49 లక్షల రుణం పొందినట్లు ఏసీబీ గుర్తించింది. మరిన్ని ఆస్తుల వివరాలపై విచారణ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

రూ.3.54 కోట్లుగా ఆస్తుల అంచనా

ఇప్పటివరకు గుర్తించిన ఆస్తులు, నగదు, బంగారం,

వాహనాలు తదితరాలను కలిపి సోమయ్యకు సంబంధించిన ఆస్తుల మొత్తం విలువను రూ.3,54,36,490గా ఏసీబీ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు.

ఆదాయ వనరులతో పోలిస్తే ఆస్తుల విలువపై ఏసీబీ అధికారులు మరింత దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం సోమయ్యను హైదరాబాద్‌లోని ప్రత్యేక ఏసీబీ కోర్టు ఎదుట హాజరుపరిచి న్యాయ రిమాండ్‌కు తరలించనున్నట్లు ఏసీబీ వెల్లడించింది.కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

# మరింత పెరిగిన నేపాల్ మృతుల సంఖ్య



న్యూఢిల్లీ: నేపాల్ ప్రకృతి విలయంలో మృతుల సంఖ్య ఏకంగా 1,252కి చేరింది. విపత్తు జరిగి వారం రోజులు దాటినా వేలాది మంది ఆచూకీ ఇంకా తెలియరాలేదు. అదే సమయంలో ప్రభావిత ప్రాంతాల నుంచి మరిన్ని మృతదేహాలను అధికారులు వెలికితీశారు. నేపాల్ పోలీసులు విడుదల చేసిన గణాంకాల ప్రకారం చిత్వాన్ జిల్లాలో 355, నవల్‌పరాసి తూర్పులో 218, నవల్‌పరాసి పశ్చిమంలో 208, నువాకోట్ జిల్లాలో 177 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా రసువా జిల్లాలో 127, గోర్ఖాలో 69, ధాడింగ్‌లో 60, తహనులో 38 మృతదేహాలను వెలికితీశారు. మరోవైపు నేపాల్ సైన్యం నేతృత్వంలోని సంయుక్త సహాయక బృందాలు గురువారం తొమ్మిదో రోజు కూడా తమ గాలింపు, సహాయక చర్యలను కొనసాగించాయి. దాదాపు 4,800 మందికి పైగా గల్లంతయ్యారని అధికారులు వెల్లడించారు. సహాయక చర్యల్లో 11,993 మందిని రక్షించినట్లు తెలిపారు. వరద బీభత్సం సృష్టించిన ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. శిథిలాలు తొలగిస్తున్న కొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి. గుర్తుపట్టలేనతంగా ఉన్న మృతదేహాలను ఐచీూ పరీక్షలకు పంపుతున్నారు. నిర్ధరించిన వాటిని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారు. 1,113 మృతదేహాల పోస్టుమార్టం, న్యాయపరమైన ప్రక్రియలను పూర్తి చేశామని నేపాల్ పోలీసులు వెల్లడించారు. గుర్తుతెలియని 911 మృతదేహాల వెబ్‌సైట్‌లో ఉంచారు. గల్లంతైన తమవారు ఇక తిరిగిరారని భావించిన కుటుంబ సభ్యులు పశుపతి ఆర్యఘాట్ వద్ద ప్రతీకాత్మక దహన సంస్కారాలు నిర్వహించారు. వరదల్లో కొట్టుకుపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆశిస్తూ ప్రార్థనలు చేస్తున్నారు. మరోవైపు నువాకోట్‌లోని బిదూర్‌లో వరద వల్ల రోడ్లు కొట్టుకుపోగా నేపాల్ ఆర్మీ త్రిశూలీ నదిపై తాత్కాలికంగా జిప్‌లైన్ ఏర్పాటు చేసింది. జిప్‌లైన్ ద్వారా ప్రజల్ని నదికి ఒకవైపు నుంచి మరోవైపు తరలిస్తోంది. విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో 21,314 మంది భద్రతా సిబ్బంది ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. అయితే, భోటేకోశీ, త్రిశూలీ నదులపై ఉన్న జల విద్యుత్ ప్రాజెక్టుల భూగర్భ సొరంగాల్లో భారీగా బురద పేరుకుపోవడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. సొరంగాల మార్గాలు కూడా ఎక్కడున్నాయో గుర్తించడం కష్టంగా ఉందని అధికారులు చెబుతున్నారు. వివిధ హైడ్రోపవర్ ప్రాజెక్టుల నుంచి 947 మంది కార్మికులు గల్లంతయ్యారు. ప్రాణాలతో ఉన్నవారిని రక్షించేందుకు అన్నివనరులు వాడుతున్నామని నేపాల్ హోంమంత్రి సుడాన్ గురుంగ్ తెలిపారు. దీనికితోడు సింధుపాల్‌చోక్‌లో 60.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం సహా రసువా, నువాకోట్, ధాడింగ్ తదితర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీవర్షాలు కురుస్తుండటంతో రెస్క్యూ ఆపరేషన్‌కు సవాల్‌గా మారింది.నేపాల్‌లో జరుగుతున్న సహాయక, పునరావాస చర్యలకు మద్దతుగా భారత్, చైనా సహా పలు దేశాలు పెద్ద ఎత్తున ఆహారం, మందులు, ఇతర సహాయక సామగ్రిని పంపిస్తున్నాయి. తాజాగా అమెరికా రెండో విడత మానవతా సామగ్రిని పంపించింది. ఈ మేరకు గురువారం రెండు అమెరికా సైనిక కార్గో విమానాలను పంపినట్లు భారత్?లో అమెరికా రాయబారి సెర్గియో గోర్? సోషల్ మీడియాలో వెల్లడించారు. నేపాల్ నేతృత్వంలోని గాలింపు, సహాయక, పునరుద్ధరణ చర్యలకు మద్దతుగా 5,000 ప్రత్యేక విపత్తు బాధితుల పునరుద్ధరణ సామాగ్రి, 500 ప్రథమ చికిత్స కిట్లు, స్ట్రెచర్లు, ఫ్రంట్-ఎండ్ లోడర్లను పంపించామని తెలిపారు. వరద సహాయక చర్యల కోసం ఇప్పటికే ప్రకటించిన 3.6 మిలియన్ డాలర్ల అమెరికా సహాయాన్ని అందించామని గోర్ చెప్పారు. కాగా, భారత్ బుధవారమే మరో 5 టన్నుల ఔషధాలను నేపాల్‌కు పంపింది. దీంతో పాటు ప్రత్యేక పరికరాలను, 11 మంది నిపుణులను తీసుకొని ఐదో విమానం నేపాల్‌కు వెళ్లింది. ఇప్పటి దాకా 166 మంది భారతీయులను సహాయక సిబ్బంది రక్షించారు.

## పరకాల నుంచి సిఎం పోటీ చేయాలి

హైదరాబాద్: తెలంగాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బర్తరఫ్ చేయడం రాజకీయంగా పెను సంచలనం సృష్టించింది. ఈ నిర్ణయంపై సురేఖ కుమార్తె సుస్మిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తల్లికి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆమె శాపనార్థాలు పెట్టారు. తల్లి బర్తరఫ్‌పై స్పందించిన సుస్మిత "నా తల్లికి అన్యాయం జరిగింది. ఆమె పట్ల అనుసరించిన తీరు నన్ను తీవ్రంగా బాధించింది. మా అమ్మ గొంతును ఎవరూ నొక్కలేరు. నేను రేవంత్ రెడ్డిని శపిస్తున్నాను'' అని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, "నా తల్లి ప్రాతినిధ్యం వహిస్తున్న పరకాల నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని రేవంత్ రెడ్డికి సవాల్ విసురుతున్నాను" అని పేర్కొన్నారు. గతంలో తాను చేసిన వ్యాఖ్యలు కేవలం వ్యక్తిగత హోదాలో ఒక వ్యక్తిని ఉద్దేశించినవే తప్ప, ఏ పార్టీకి వ్యతిరేకం కాదని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడికి సంబంధించిన ఓ షెల్ కంపెనీకి తక్కువ ధరకు విలువైన భూములను కేటాయించారని సుస్మిత చేసిన ఆరోపణలతో ఈ వివాదం మొదలైంది. దీనికి తోడు, టికెట్ల కేటాయింపులో నగదు ప్రమేయం ఉందంటూ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ దుమారాన్ని మరింత పెంచాయి. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం జోక్యం చేసుకుని, కొండా సురేఖ తొలగింపునకు ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించడంతో పాటు, చిన్నారెడ్డి నియామకాన్ని కూడా రద్దు చేశారు. ఈ మేరకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు సిఫార్సులు పంపారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలతో తనకు ఎటువంటి సంబంధం లేదని కొండా సురేఖ గతంలోనే ప్రకటించినప్పటికీ, ఆమెపై వేటు తప్పలేదు.

## చట్టబద్ధతోనే దత్తత ప్రక్రియ

హైదరాబాద్: రాష్ట్రంలో బాలల సంరక్షణ కేంద్రాలు, సంక్షేమం, పునరావాసానికి సంబంధించిన వ్యవస్థల పనితీరుకు సంబంధించిన వివరాలపై హైకోర్టు బుధవారం ఆరా తీసింది. అక్రమ దత్తతకు సంబంధించిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా చట్టబద్ధ దత్తత ప్రక్రియ తప్పనిసరని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. 2 మాసాల నుంచి మూడేళ్ల వయసున్న చిన్నారులు అక్రమ దత్తతకు గురైనట్లుగా ఆరోపణలతోపాటు నమోదైన ఎఫ్ఐఆర్‌లలో అసలైన తల్లిదండ్రులను గుర్తించడంలో పోలీసుల వైఫల్యాన్ని న్యాయస్థానం ప్రశ్నించింది. ఈ మేరకు డీఎన్ఏ శాంపిల్స్ సేకరణ వంటి శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలంటూ హోంశాఖకు ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలతో వారంలోగా నివేదికను దాఖలు చేయాలని ఆదేశించింది.2023లో దత్తత తీసుకున్న ఓ చిన్నారిని పోలీసులు స్వాధీనం చేసుకుని స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు అప్పగించడాన్ని సవాల్ చేస్తూ నల్గొండ జిల్లా సూరారం మండలానికి చెందిన ఎం.వెంకన్న దంపతులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. దీనిపై విచారించిన సింగిల్ జడ్జి రూల్స్?కు విరుద్ధంగా జరిగిన దత్తతను అనుమతించలేమంటూ పిటిషన్‌ను

కొట్టివేయడంతో వెంకన్న అప్పీల్ చేశారు.ఈ పిటిషన్?పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం బుధవారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా హోంశాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్?తో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రుతి ఓజా, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి విజయేందిర బోయిలు వర్చువల్?గా హాజరై సమాధానాలిచ్చారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి నివేదిక సమర్పించేందుకు సీనియర్ న్యాయవాది బి.మయూర్‌రెడ్డిని అమికస్ క్యూరీగా హైకోర్టు నియమిస్తూ విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.

## రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

హైదరాబాద్: మంత్రి పదవి నుంచి తనను తొలగించడంపై కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడ్డారని ఆరోపించారు. సురేఖను తొలగించకపోతే తాను తప్పుకొంటానని అధిష్ఠానాన్ని రేవంత్ బెదిరించారని ఆమె వ్యాఖ్యానించారు. లోక్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన ఇంకా వెలువడకముందే.. తన బర్తరఫ్‌ను ఆమె ధ్రువీకరించారు. ఈ సందర్భంగా టీవీ9తో మాట్లాడిన సురేఖ పలు కీలక విషయాలను వెల్లడించారు. తనను తొలగించే ముందు కనీసం ఒక్క మాట కూడా చెప్పలేదని సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. తన వివరణ కూడా తీసుకోలేదని, రాజీనామా చేయాలని కూడా ఎవరూ చెప్పలేదన్నారు. అధిష్ఠానం నుంచి తనకు ఎలాంటి సమాచారం రాలేదని చెప్పారు. తనతో మాట్లాడి వివరణ తీసుకుని ఉండాల్సిందని అన్నారు. తనపై వేం నరేందర్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, కొండల్‌రెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి కుట్ర చేశారని సురేఖ ఆరోపించారు. అయితే తదుపరి కార్యాచరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. తాను తప్పు చేశాననే భావన లేదన్నారు. తన కుమార్తె కొండా సుస్మిత మాట్లాడిన మాటలను పొంగులేటి సుధాకర్‌రెడ్డి రాజకీయంగా ఉపయోగించుకున్నారని ఆరోపించారు. సుస్మిత స్వతంత్ర వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి అని, ఆమె అభిప్రాయాలను తాము ఖండించాల్సిన అవసరం లేదన్నారు. ఆమెతో తాము మాట్లాడించలేదని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డిని చాలామంది విమర్శిస్తున్నా.. తన విషయంలోనే ఎందుకు ఇంత తీవ్రంగా స్పందించారో సీఎం ఆత్మపరిశీలన చేసుకోవాలని సురేఖ అన్నారు. రేవంత్ పీసీసీ అధ్యక్షుడు కావాలని కోరుకున్నవారిలో తామే ముందున్నామని గుర్తుచేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తర్వాత తాను ఎక్కువగా అభిమానించింది రేవంత్‌రెడ్డినేనని చెప్పారు. ప్రస్తుతం పార్టీ మారే ఆలోచన లేదని సురేఖ స్పష్టం చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై తమకు అభిమానం ఉందన్నారు. 2018లో కూడా ఇదే "దుష్టశక్తులు" తనకు టికెట్ రాకుండా అడ్డుకున్నాయని, అందుకే అప్పట్లో బీఆర్ఎస్ వైపు చూడాల్సి వచ్చిందని చెప్పారు. అన్ని విషయాలను కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు వివరించినట్లు వెల్లడించారు. ఉరిశిక్ష పడిన ఖైదీని కూడా చివరి కోరిక అడుగుతారన్న కొండా సురేఖ తనను మాత్రం ఏ వివరణ అడగకుండానే తొలగించారని, తనను ఇలా ఏకపక్షంగా తొలగించటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తనను తొలగించడం అధిష్ఠానానికి కూడా ఇష్టం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పట్టుబట్టి తనని బర్తరఫ్ చేయిస్తున్నారని, 'బర్తరఫ్ చేస్తారా? నన్ను వెళ్లిపొమ్మంటారా' అని అధిష్ఠానాన్ని బ్లాక్‌మెయిల్ చేశారని ఆమె ఆరోపించారు. తన మీద, తన మాజీ ఓఎస్‌డీ మీద కుట్రలు చేస్తున్నారని, దీని వెనక వేం నరేందర్‌రెడ్డి, పొంగులేటి, కొండల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మరికొందరు ఉన్నారన్నారు. అందరూ కలిసి కావాలని కక్షగట్టి నన్ను, సుమంత్ కుటుంబాన్ని వేధించారని విమర్శించారు. సుమంత్‌పై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీపై నేను ఎలాంటి విమర్శలు చేయలేదు. ఒకప్పుడు మల్లు రవి కూడా ఒకప్పుడు కాంగ్రెస్‌ను తిట్టారు. మాజీ సీఎం రోశయ్య, జైపాల్‌రెడ్డి కూడా ఇందిరాగాంధీని తిట్టారు. నా కుమార్తె వ్యాఖ్యలకు నాపై చర్యలు తీసుకోవటం బాధాకరం. రూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ పదవి తెచ్చుకున్నారని తిట్టినవారికి పదువులు ఇచ్చారు.

## ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ హబ్‌గా చెన్నై

చెన్నై: క్రీడారంగాన్ని కొత్త ఎత్తులకు తీసుకెళ్తూ తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. చెన్నై నగరాన్ని ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. శాసనసభ సాక్షిగా గురువారం ఆయన చేసిన భారీ ప్రకటనలు రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాభిమానులను, యువతను ఉత్సాహపరిచాయి. రాజధాని చెన్నైలో అంతర్జాతీయ స్థాయి వసతులతో కూడిన "తమిళనాడు ఒలింపిక్ సిటీ"తో పాటు, మోటార్ స్పోర్ట్స్ ప్రేమికుల కోసం ప్రత్యేకంగా ఒక "మోటార్‌స్పోర్ట్స్ సిటీ"ని ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. తమిళనాడు స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్మించబోయే ఈ ఒలింపిక్ సిటీలో క్రీడాకారులకు అవసరమైన అత్యంత ఆధునిక శిక్షణా కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయి. హై-పెర్ఫార్మెన్స్ ట్రైనింగ్ సెంటర్లు, స్పోర్ట్స్ సైన్స్, స్పోర్ట్స్ మెడిసిన్ సెంటర్లను ఇక్కడ నెలకొల్పుతారు. అంతేకాకుండా, దేశ విదేశాల నుంచి వచ్చే అథ్లెట్లు, కోచ్‌ల కోసం పక్కా వసతి సదుపాయాలు కల్పిస్తారు. మన క్రీడాకారులు ఒలింపిక్స్ తో పాటు అంతర్జాతీయ వేదికలపై పసిడి పతకాలతో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును డిజైన్ చేస్తున్నారు. కార్ల రేసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం విజయ్, ఫార్ములా-1 నుంచి ఫార్ములా-4 వరకు అన్ని రకాల రేసులను నిర్వహించేందుకు వీలుగా.. ప్రత్యేకంగా ఒక మోటార్‌స్పోర్ట్స్ సిటీని నిర్మిస్తామని ప్రకటించారు. స్థానిక యువతలోని డ్రైవింగ్, రేసింగ్ ప్రతిభను వెలికితీసి, వారికి అంతర్జాతీయ స్థాయి ఛాంపియన్లుగా ఎదిగేందుకు శిక్షణ ఇస్తామన్నారు. మోటార్ రేసింగ్ ట్రాక్‌ల ఏర్పాటు వల్ల కేవలం క్రీడలే కాకుండా పర్యాటక రంగం, ప్రత్యేక వాహనాల తయారీ పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత వేగంగా పరుగులు తీస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు, కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ కూడా దేశంలోకి మోటార్‌స్పోర్ట్స్‌ను, ముఖ్యంగా ఫార్ములా-1 ప్రదర్శనలను తిరిగి తీసుకురావడానికి కసరత్తు ప్రారంభించింది.

## జన్మతః పౌరసత్వ ఆంక్షల ఆదేశాలు నిలిపివేత



న్యూఢిల్లీ: జన్మతః పౌరసత్వంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు మరోసారి న్యాయస్థానంలో చుక్కెదురైంది. అమెరికాలో జన్మించే విదేశీ వలసదారుల పిల్లలకు సహజంగా లభించే పౌరసత్వంపై ఆంక్షలు విధించేందుకు ట్రంప్ జారీ చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వుల అమలును యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్టు నిలిపివేసింది. 'బర్త్ టూరిజం'ను అడ్డుకోవడంతో పాటు, అక్రమ వలసదారులు, తాత్కాలిక వీసాలపై ఉన్నవారి పిల్లలకు జన్మతః పౌరసత్వం లభించకుండా పరిమితులు తీసుకురావాలని ట్రంప్ ఇటీవల కొత్త ఉత్తర్వులపై సంతకం చేసిన విషయం తెలిసిందే. ఇదే అంశంపై ఇటీవల ట్రంప్‌నకు సుప్రీంకోర్టులోనూ ఎదురుదెబ్బ తగిలింది. అమెరికాలో జన్మించిన పిల్లలకు వారి తల్లిదండ్రుల వలస స్థితితో సంబంధం లేకుండా పౌరసత్వ హక్కు కల్పించే రాజ్యాంగ నిబంధనలను ట్రంప్ పరిమితం చేయాలని ప్రయత్నించారు. అయితే ఆంక్షలపై న్యాయపరమైన వివాదం కొనసాగుతుండగా, ఆయన తీసుకొచ్చిన తాజా ఉత్తర్వులపైనా కోర్టు జోక్యం చేసుకుంది. దీంతో విదేశీ వలసదారుల పిల్లలకు జన్మతః పౌరసత్వాన్ని నిరాకరించాలన్న ట్రంప్ ప్రభుత్వ ప్రయత్నాలకు మరోసారి అడ్డంకి ఏర్పడింది. వాషింగ్టన్ డిసి ఫెడరల్ కోర్టులో జరిగిన ఈ విచారణలో జడ్జి డెబోరా బోర్డ్‌మన్ కీలకమైన అంశాలను ప్రస్తావించారు. ట్రంప్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నూతన విధానం గత వేసవిలో అమెరికా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పునకు విరుద్ధంగా ఉందని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు గతంలో స్పష్టం చేసిన మార్గదర్శకాలను ఉల్లంఘించేలా ఈ తాజా ఉత్తర్వులు ఉన్నాయని, ఇవి రాజ్యాంగబద్ధంగా నిలబడే అవకాశం లేదని అభిప్రాయపడ్డారు. అయితే, ఈ తీర్పులో కోర్టు ఒక వెసులుబాటు కూడా కల్పించింది. భవిష్యత్తులో విధానాల అమలుపై ఫెడరల్ ఏజెన్సీలు తమ అంతర్గత మార్గదర్శకాలను సిద్ధం చేసుకోవడానికి మాత్రం అభ్యంతరం చెప్పలేదు. ఈ నిలుపుదల ఉత్తర్వులు ఈ కేసులో పిటిషనర్లుగా పోరాడుతున్న అర్హులైన వర్గానికి మాత్రమే వర్తిస్తాయని కోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ ఈ ఉత్తర్వులను నిలిపివేయకపోతే, సుప్రీంకోర్టు గతంలో పౌరులుగా గుర్తించిన చిన్నారులు సైతం జన్మహక్కు పౌరసత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని న్యాయమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, ఈ జడ్జిని మాజీ అధ్యక్షుడు జో బైడెన్ నియమించడం గమనార్హం.

భారత్ ప్రతినిధి
తెలుగు దిన పత్రిక

గుంటూరు

శుక్రవారం, 04 సెప్టెంబర్ 2026 వార్తలు



## ప్రజల సంతృప్తి మేరకు సేవలు అందాలి : జేసీ

**గుంటూరు, 03 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ప్రజల సంతృప్తి మేరకు సేవలు అందాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అధికారులు ఆదేశించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజల సంతృప్తి పెరగాలని అన్నారు. పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ పై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతిశాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాలను క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు కావాలన్నారు. జిల్లా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది పర్యవేక్షణ సక్రమంగా చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం అనే కార్యక్రమాలను చేపడుతుందని తద్వారా ప్రజలు లబ్ధి పొందాలని అన్నారు. ప్రజలకు పథకాలు అమలైనప్పటికీ వాటిపై సంతృప్తి శత శాతం ఉండాలని చెప్పారు. సిబ్బంది ప్రజలతో మర్యా దపూ ర్వకంగా ప్రవర్తించడం, మంచి ప్రవర్తనతో మాట్లాడటం వలన సంతృప్తి స్థాయి బాగుంటుందన్నారు. వీటిని పక్కాగా అమలు చేయాలని చెప్పారు. అర్జీలు సమర్పించిన వ్యక్తులతో నేరుగా మాట్లాడి తగిన సమాచారాన్ని అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయాలపై

# నగర కమిషనర్ సీరియస్



**గుంటూరు, 03 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయాలపై నగర కమిషనర్ మయూర్ అశోక్ సీరియస్ అయ్యారు. గురువారం పట్నంబజార్ లోని హోల్సేల్ షాప్ ల్లో నేరుగా తనిఖీ చేశారు. తనిఖీల్లో ప్రజారోగ్యానికి భంగం కల్గించే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ గుర్తింపు, షాప్ ల సీజ్, అపరాధ రుసుం విధించారు. గత 45 రోజుల నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మడం, వినియోగించడంపై నిషేధం పై తెలిపినా చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం, ట్రేడ్ లైసెన్స్ లు లేకుండా షాప్ లు నిర్వహిస్తున్నా పట్టించుకోకపోవడంపై శానిటరీ ఇన్స్పెక్టర్, సెక్రెటరీలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సిఎంఓహెచ్ ను కమిషనర్ ఆదేశించారు. హోల్ సేల్ షాప్ లకు క్యారీ బ్యాగ్ లు సరఫరా చేస్తున్న తయారీ సంస్థల వివరాలు తీసుకొని, నిర్దేశిత చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయాలే కాకుండా వినియోగించే వారిపై కూడా అపరాధ రుసుం విధించాలని, తాము ఆకస్మిక తనిఖీలు చేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.

## పురుగుమందుల అక్రమాలపై విజిలెన్స్ దాడులు

రూ. 7.40 లక్షల విలువైన 120 లీటర్లకు స్టాప్ సేల్



**గుంటూరు, 03 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల అక్రమ రవాణాపై గుంటూరు ప్రాం తీయ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కొరడా ఝుళిపించారు. గుంటూరు–1 డివిజన్ జీఎస్టీ, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆర్.అగ్రహారంలోని శ్రీ పల్నాడు డైలీ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో ఎటుకూరు రోడ్డులోని మహీంద్రా సమ్మిట్ అగ్రో సైన్సెస్ లిమిటెడ్‌కు చెందిన అనుమానాస్పద పురుగుమందుల నిల్వలను అధికారులు గుర్తించారు. వాటికి సంబంధించిన తప్పనిసరి రికార్డులు, పత్రాలు సక్రమంగా నిర్వహించలేదని వెల్లడించారు. పురుగుమందుల లైసెన్స్‌కు అవసరమైన ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు కూడా చేర్చలేదని గుర్తించారు. ఈ ఉల్లంఘనలు ఇన్‌సెక్టిసైడ్స్ రూల్స్‌--1971 నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. దీంతో మహీంద్రా సమ్మిట్ మహాగార్డ్‌కు చెందిన రూ. 7.40 లక్షల విలువైన 120 లీటర్ల పురుగుమందులపై విక్రయ నిలుపుదల (స్టాప్ సేల్) నోటీసు జారీ చేశారు. అలాగే పురుగుమందుల నమూనాలను సేకరించి నాణ్యత నిర్ధారణ కోసం ప్రయోగశాలకు పంపేందుకు చర్యలు చేపట్టారు. తనిఖీల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, వ్యవసాయ, జీఎస్టీ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాతృ మరణాలపై సమీక్షించిన డిఎంహెచ్వో



**గుంటూరు, 03 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గురువారం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణి డా. కె.విజయలక్ష్మి అధ్యక్షతన, తన ఛాంబర్ నందు సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ మాతృమరణాల సమీక్షా సమావేశం జరిపారు. ఇందులో జూలై మరియు ఆగస్ట్ నెలలో జిల్లాలో సంభవించిన –2 మాతృమరణాలను (తెనాలి గంగానమ్మపేట –1, మందపాడు–1) కమిటీ సమీక్షించారు. మరణ కారణాలను కూలంకషంగా చర్చించారు. అందులో ఒకటి నివారించదగినవని, ఒకటి నివారించ లేనిదన్నారు. మున్ముందు ఇలాంటి మాతృ మరణాలు సంభవించకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను కమిటీ సభ్యులు, ఆరోగ్యకార్యకర్తలకు, ఆశ కార్యకర్తలకు ,పర్యవేక్షలకు మరియు వైద్య అధికారులకు తెలియజేశారు. ఈ సమావేశమునందు కమిటీ సభ్యులు డా.అరుణ, డా.చిట్టిబాబు, డా .రాధిక నాయుడు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. అన్నపూర్ణ, డా. సుజాత, డా. శ్రీవల్లి, డా.శ్రీధర్ , డా. ప్రియాంక, శివ సాంబిరెడ్డి, డెమో, శ్రీధర్‌రెడ్డి, సూపర్ వైజర్ పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి ఇంటింటి సర్వే విజయవంతంగా నిర్వహించాలి

జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ

**గుంటూరు, 03 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** జిల్లాలో కుష్టు వ్యాధి నియంత్రణకు చేపట్టిన సర్వే కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కుష్టు వ్యాధి నిర్మూలన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సంవత్సరం సెప్టెంబర్ 11 నుండి 24 వరకు కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే చేపడుతున్నట్లు తెలిపారు.




ఆశా కార్యకర్తలు పక్కాగా ఇంటింటి సర్వే నిర్వహించాలని అన్నారు. స్పష్టమైన పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి మాట్లాడుతూ, 1174 మంది ఆశా కార్యకర్తలతో పాటు ఏ.ఎన్.ఎం, పురుష సిబ్బంది సర్వేలో పాల్గొంటారని తెలిపారు. గతంలో చేపట్టిన సర్వేలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో 20 కేసులు బయట పడినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సర్వే జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి డాక్టర్ రమేష్, వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## టిక్కెట్టు లేని ప్రయాణాలపై రైల్వే కఠిన చర్యలు



**గుంటూరు, 03 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** టిక్కెట్టు లేని, అక్రమ ప్రయాణాలను అరికట్టేందుకు గుంటూరు డివిజన్‌లో ప్రత్యేక తనిఖీలు, అవగాహన కార్యక్రమాన్ని దక్షిణ మధ్య రైల్వే నిర్వహించింది. గుంటూరు అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ నేతృత్వంలో కమర్షియల్, టిక్కెట్ తనిఖీ సిబ్బంది స్టేషన్లు, రైళ్లలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. రైల్వే చట్టం, 1989లోని సెక్షన్లు 137, 138తో పాటు జన విశ్వాస్ చట్టంలోని నిబంధనలపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. సరైన టిక్కెట్టు లేదా ప్రయాణ అధికారం లేకుండా ప్రయాణిస్తే చట్టపరమైన చర్యలు, జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. గుంటూరు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఈ తనిఖీలను పర్యవేక్షిస్తూ, టిక్కెట్ తనిఖీలను మరింత ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పిఎఫ్) భద్రతా సహకారం అందించింది. ప్రయాణికులు ప్రయాణానికి ముందే చెల్లుబాటు అయ్యే టిక్కెట్లు కొనుగోలు చేసి, తనిఖీల సమయంలో రైల్వే సిబ్బందికి సహకరించాలని దక్షిణ మధ్య రైల్వే విజ్ఞప్తి చేసింది.

## రిజర్వేషన్ వర్గాల విద్యార్థులకు ఎంబిబిఎస్ అడ్మిషన్స్ లో అన్యాయం




**గుంటూరు, 03 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** రిజర్వేషన్ వర్గాల విద్యార్థులకు ఎంబిబిఎస్ అడ్మిషన్స్ లో అన్యాయం జరుగుతోందని మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఆలా వెంకటేశ్వర రావు తెలిపారు. గుంటూరులో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. 2026లో డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నిర్వహించిన మెడికల్ అడ్మిషన్స్ లో ఏయూ రీజియన్ లో ఓపెన్ కాంపిటేషన్ కట్ ఆఫ్ ర్యాంక్ 71,547 గా ఉందన్నారు. అయితే ఓపెన్ కాంపిటీషన్ కట్ ఆఫ్ ర్యాంకు కన్నా బెటర్ ర్యాంకు సాధించిన 43 మంది రిజర్వేషన్ క్యాటగిరి విద్యార్థులకు నిబంధనల ప్రకారం ఓపెన్ క్యాటగిరిలో సీటు కేటాయించవలసి ఉండగా రిజర్వేషన్లు సీట్లు కేటాయించారని చెప్పారు. అదేవిధంగా ఎస్వియూ రీజియన్ లో ఓపెన్ కాంపిటీషన్ కట్ ఆఫ్ ర్యాంకు 94, 966 కాగా ఓపెన్ కాంపిటీషన్ కట్ ఆఫ్ ర్యాంకు కన్నా బెటర్ ర్యాంకు సాధించిన 27 మంది రిజర్వేషన్ క్యాటగిరి విద్యార్థులకు నిబంధనల ప్రకారం ఓపెన్ క్యాటగిరిలో సీటు కేటాయించవలసి ఉండగా రిజర్వేషన్లు సీట్లు కేటాయించారని అన్నారు. గతంలో సుప్రీంకోర్టు ఓపెన్ కాంపిటీషన్ కన్నా బెటర్ మార్కులు సాధించిన రిజర్వేషన్ కేటగిరి అభ్యర్థులను ఓపెన్ క్యాటగిరి గానే పరిగణించాలని అనేకసార్లు చెప్పిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ కేటగిరి విద్యార్థులకు హాని చేయటం కొసం కొత్తగా తెచ్చిన జీవో నెంబర్ 102 వలన సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అతిక్రమించినట్లు అయ్యిందని ఆరోపించారు. కనుక రిజర్వేషన్ విద్యార్థులకు న్యాయం చేసేందుకు తక్షణమే జీవో నెంబర్ 102 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## రూ.13 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు, 03 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగం జరుగుతున్నాయి. గురువారం నియోజకవర్గ పరిధిలోని 18, 19, 20, 22, 25వ డివిజన్లలో సుమారు రూ. 13 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు. రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు, తాగు నీటి సౌకర్యాలు, సచివాలయ భవన నిర్మాణం వంటి ప్రజలకు నిత్యావసరమైన మౌలిక వసతుల కల్పనకు ఈ పనులు దోహదపడనున్నాయి. 18వ డివిజన్‌లో రూ. 1.13 కోట్ల వ్యయంతో పల్నాడు బస్టాండ్ నుంచి పట్నం బజార్ మెయిన్ రోడ్ వరకు సీసీ డ్రెయిన్ నిర్మాణం, శ్రీనివాసరావుతోటలో కొత్త సచివాలయ భవనం నిర్మాణం, కంపౌండ్‌వాల్, పాతభవనాల మరమ్మతులు, వడ్డె గూడెం ప్రాంతంలో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, పైప్‌లైన్ పనులకు శ్రీకారం చుట్టారు.

**19వ డివిజన్ లో** రూ. 2.51కోట్లతో నల్లచెరువు ప్రాంతంలోని పలు లైన్లలో సీసీరోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.

**20వ డివిజన్ లో** రూ. 3.93 కోట్లతో సంపత్‌నగర్, నల్లచెరువు, కొబ్బరితోటప్రాంతాల్లో సీసీడ్రెయిన్లు, ఆర్‌సీసీ కల్వర్టులు, వెట్ మిక్స్ రోడ్లు, అంతర్గత రహదారులనిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు.

**22వ డివిజన్‌లో** రూ. 2.55 కోట్లతో నైజాం బజార్, ఏటీఎం బజార్, 60 అడుగుల రోడ్డులో సీసీ డ్రెయిన్లు, ఆర్‌సీసీ కల్వర్టులు, సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు.

**25వ డివిజన్ లో** రూ. 2.83 కోట్లతో నరసరావుపేట రోడ్డులో డ్రెయిన్ నిర్మాణం, గెలాక్సీ బార్ రోడ్డులో డ్రెయినేజ్ పనులు, విశాలాక్షి కోల్డ్ స్టోరేజ్ వరకు సీసీ రోడ్డు, మురికిపేట ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ,** గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరంగా ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే నియోజక వర్గంలో రూ. 350 నుంచి రూ. 400 కోట్ల విలువైన అభి వృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. రోడ్లు, డ్రెయిన్లు, తాగునీటి పైప్‌లైన్లు, స్ట్రీట్‌లైట్లు, పారిశుద్ధ్య సదుపాయాల కల్పనలో గణనీయమైన మార్పు తీసుకువచ్చామన్నారు. గతంలో సమస్యలతో ఇబ్బంది పడిన ప్రాంతాల్లో ఇప్పుడు మౌలిక సదుపాయాలు మెరుగు పడుతున్నాయని తెలిపారు. పల్నాడు బస్టాండ్ నుంచి పట్నంబజార్ వరకు, నల్లచెరువు, సంపత్‌నగర్, కొబ్బరితోట, శ్రీనివాసరావుతోట, మురికిపేట తదితర ప్రాంతాల్లో ఎన్నాళ్లుగానో ప్రజలు ఎదురు చూస్తున్న పనులు ఇప్పుడు కార్యరూపం దాలుస్తున్నాయని చెప్పారు. కొబ్బరితోట ప్రాంత ప్రజలు రోడ్లు, డ్రెయిన్ల కోసం పలుమార్లు వినతులు అందించారని, ఆ సమస్యలకు ఇప్పుడు పరిష్కారం లభించబోతోందన్నారు. ప్రజలకు అవసరమైన మంచినీటి సరఫరా, డ్రెయినేజ్ వ్యవస్థ, పారిశుద్ధ్యం, స్ట్రీట్‌లైటింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని పేర్కొన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లు తమ దృష్టికి వస్తే వెంటనే స్పందించి పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.

ఈ రోజు శంకుస్థాపన చేసిన పనులన్నింటినీ వచ్చే రెండు నుంచి మూడు నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని తెలిపారు. అభివృద్ధి పనుల అమలులో జాప్యం జరిగిన కొన్ని సందర్భాల్లో కాంట్రాక్టర్ల సమస్యలు, పెండింగ్ బిల్లులు వంటి కారణాలు ఉన్నప్పటికీ ఇప్పుడు వాటిని అధిగమించి పనులు వేగవంతం చేస్తున్నామన్నారు. ఎన్నికలు వస్తున్నాయనే ఉద్దేశంతో పనులు చేపట్టడం లేదని, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కూడా పెండింగ్‌లో ఉన్న అన్ని పనులకు అంచనాలు సిద్ధం చేసి టెండర్లు పిలిచి పూర్తి చేస్తామన్నారు. అక్టోబర్ నెల నుంచి కొత్త వృద్ధాప్య, వితంతు పెన్షన్ల పంపిణీ ప్రారంభం కానుందని, ఇప్పటికే 'తల్లికి వందనం', ఇళ్ల పట్టాల పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి వారి ఇంటి వద్దకే అభివృద్ధి, సంక్షేమ ఫలాలు చేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. 2029 ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ఎన్నికల బరిలోకి వెళ్తామని గళ్ళా మాధవి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఉల్లి గోపాల్ కృష్ణ,రాళ్ళ బండి రామ రాజు, గాలం వెంకటేశ్వర్లు, షేక్ ఇమ్రాన్, చింతకాయల వెంకట సాయి, కూటమి నాయకులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్య క్షులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఇరవై రెండు ఎద్దులను అక్రమంగా తరలింపు

## ఐదుగురుపై కేసు నమోదు చేసిన గండేపల్లి ఎస్సై శివ నాగబాబు



**గండేపల్లి, 03 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** కాకినాడ జిల్లా గండేపల్లి మండలంలో గండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సెప్టెంబర్ 3వ తేదీన ఉదయం 5:00 సమయంలో గండేపల్లి ఎస్సై వారి సిబ్బందితో గండేపల్లి లో వెహికల్ చెకింగ్ చేసుండగా టీజీ 12 T 4906 నెంబర్ గల లారీలో కొత్తవలస నుండి చిలకలూరిపేటకు ఎటువంటి ప్రాథమిక సదుపాయాలు (ఆహారం, నీరు) లేకుండా, అత్యంత ఇరుకుగా బంధించి, హింసిస్తూ గోవధ కోసం అక్రమ రవాణా చేస్తున్న ఇరవై రెండు ఎద్దులను స్వాధీనం చేసుకొని ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి ఇరవై రెండు ఎద్దులను సంరక్షణ నిమిత్తం వాటిని సమీపంలోని గోశాలకు క్షేమంగా తరలించారు. ఈ కేసును గండేపల్లి ఎస్సై యువి శివ నాగబాబు దర్యాప్తు చేస్తున్నారు.

# స్థానిక ఎన్నికలలో గెలుపే ధ్యేయం గా ముందుకెళ్లాలి



**ఎన్టీఆర్ జిల్లా, 03 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అడ్డూరు శ్రీరామ్ స్థానిక ఎన్నికలలో గెలుపే ధ్యేయం గా ముందుకెళ్లాలని ఎన్టీఆర్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేసారు. గొల్లపూడి లోని పార్టీ కార్యాలయంలో గురువారం మండల పార్టీ అధ్యక్షుడు దుద్దుకూరి తిరుపతి నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో అడ్డూరి శ్రీరామ్ స్థానికంగా పార్టీ పరిస్థితిపై చర్చించారు. దాదాపుగా ఖరారు అయిన స్థానిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేసేలా పార్టీని పటిష్ట పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ రేగల రగునాదరెడ్డి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు నూతలపాటి బాల, గొల్లపూడి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కాటంనేని చైతన్య, తుమ్మల శ్రీ కుమార్, చిగురుపాటి లక్ష్మి, బెనర్జీ మరియు జిల్లా రాష్ట పతాధికారులు పాల్గొన్నారు.

# శ్యామలానగర్ లెవెల్ క్రాసింగ్ 4 రోజులు మూసివేత



**గుంటూరు, 03 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** అత్యవసర ట్రాక్ మరమ్మతు, ఓవర్‌హాలింగ్ పనుల నిమిత్తం గుంటూరు-నల్లపాడు స్టేషన్ల మధ్య శ్యామలానగర్‌లోని లెవెల్ క్రాసింగ్ (ఎల్‌సి) నెం. 312ను నాలుగు రోజుల పాటు మూసివేయనున్నట్లు దక్షిణ తీర రైల్వే గుంటూరు డివిజన్ తెలిపింది. సెప్టెంబర్ 8 ఉదయం 7 గంటల నుంచి సెప్టెంబర్ 11 సాయంత్రం 7 గంటల వరకు లెవెల్ క్రాసింగ్ మూసి వేయ బడుతుంది. ఈ సమయంలో రోడ్డు రాకపోకలను కం గరిగుట్ట రోడ్ ఓవర్ బ్రిడ్జ్ (ఆర్‌ఓబి), రోడ్ అండర్ బ్రిడ్జ్ (ఆర్ యు బి) మీదుగా మళ్లిస్తారు. ప్రజలు, వాహనదారులు ప్రత్యా మ్నాయ మార్గాలను ఉపయోగించి, రైల్వే అధికారులు ఏర్పాటు చేసిన దారి మళ్లింపు సూచనలను పాటించాలని గుంటూరు డివిజన్ కోరింది. మరమ్మతు పనులు సకాలంలో పూర్తిచే సేందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేసింది.

# ధర్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలి



**చెరుకుపల్లి, 03 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'ధర్మ రక్షాబంధన్' కార్యక్ర మంలో భాగంగా చెరుకుపల్లి మండలం కనగాల, గూడవల్లి ఎస్టీ కాలనీలలో ఇంటింటికీ ధర్మరక్ష కంకణ ధారణ కార్య క్రమం ఘనంగా జరిగింది. ఆగస్టు 23 నుంచి సెప్టెంబర్ 6 వరకు సమస్యాత్మక, సున్నిత ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని జిల్లా కన్వీనర్ పొన్నపల్లి సత్యనారాయణ తెలిపారు. "నేను నీకు రక్ష - నీవు నాకు రక్ష, మనమిద్దరం దేశానికి ధర్మానికి రక్ష" అనే నినాదంతో స్థానికులకు రక్షా కంకణాలు కట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఐక్యత వెల్లివిరియాలని, హిందువులందరూ ధర్మ రక్షణ కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, చింతల మురళీ కృష్ణ, కట్టా సుబ్బారావు పేరం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, 03 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** మహిళలు క్రియాశీలక రాజకీయాల్లో భాగస్వామ్యం కావాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మహిళా గ్రీవెన్స్ డే కార్యక్రమంలో మహిళల నుండి వినతిపత్రాలు స్వీకరించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి, అనంతరం మీడియాతో మాట్లాడుతూ, నేటి సమాజంలో మహిళలు విద్య, ఉపాధి, వ్యాపారం, సేవా రంగాలతో పాటు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటున్నారన్నారు. అదే విధంగా రాజకీయాల్లోనూ మహిళల



భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు రాజకీయాల్లోకి రావడం ద్వారా ప్రజా సమస్యలపై మరింత అవగాహన పెంపొందించుకుని, సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించగలరని పేర్కొన్నారు. మహిళల ఆలోచనలు, నాయకత్వ లక్షణాలు, సేవా దృక్పథం రాజకీయ వ్యవస్థకు ఎంతో అవసరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. మహిళలు ప్రజా జీవితంలో చురుకుగా పాల్గొని నాయకత్వ బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షించారు. మహిళా గ్రీవెన్స్ డే సందర్భంగా మహిళలు సమర్పించిన పలు అర్జీలను పరిశీలించిన ఎమ్మెల్యే, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆమె హామీ ఇచ్చారు.

# దెందేరులో అగ్నిప్రమాదం.. బాధితులకు ఎమ్మెల్యే లలితకుమారి పరామర్శ

## తక్షణ సాయం అందజేత

**కొత్తవలస, 03 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతింధి న్యూస్ :** కొత్తవలస మండలలో పరిధిలోని దెందేరు గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సంభవించిన అగ్నిప్రమాదంలో ఒమ్మి సోంబాబుకు చెందిన కమ్మల పాక పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో పాకలోని సామగ్రి అగ్నికి ఆహుతై బాధితుడు రోడ్డున పడ్డాడు. సమాచారం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి వెంటనే గ్రామానికి చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితుడు సోంబాబు కుటుంబ సభ్యులను స్వయంగా పరామర్శించి, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా శారదా మెటల్స్ అండ్ అల్లాయ్స్ కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) నిధుల కింద



బాధితుడికి తక్షణ ఆర్థిక సాయంగా రూ. 5,000 నగదుతో పాటు 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను సమకూర్చింది. వీటిని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి చేతుల మీదుగా బాధితుడికి అందజేశారు. ఆపద సమయంలో స్పందించి సహాయం అందించిన శారదా మెటల్స్ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి గూడు కల్పించేందుకు హౌసింగ్ స్కీమ్ కింద పక్కా ఇల్లు మంజూరయ్యేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్లూరు వెంకటరత్నాజీ, కంపెనీ యాజమాన్యం సన్యాసిరావు , శంకరరావు , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కన కాల శివ, టీడీపీ నాయకులు లాలం అర్జున్ రావు, విరోతు శివాజీ, అప్పికొండ శ్రీనివాసరావు, పిల్లా రామదుర్గ స్థానిక నాయకులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని తూచా తప్పక పాటించాలి

## చెరుకుపల్లి ఎస్సై కృష్ణ తిరుపతిరావు



**చెరుకుపల్లి, 03 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు చెరుకుపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ కందుల కృష్ణ తిరుపతిరావు ఆధ్వర్యంలో రాజోలు గ్రామంలో ప్రజలకు విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని, గ్రామంలో ప్రశాంత వాతావరణం మరియు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలంతా పోలీసులకు సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, మాదకద్రవ్యాల (డ్రగ్స్) నిర్మూలన, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకతతో పాటు మహిళలు, చిన్నారుల రక్షణకు సంబంధించిన చట్టాలపై గ్రామస్తులకు సమగ్రంగా అవగాహన కల్పించారు.

# బాపట్ల నియోజకవర్గ విద్యారంగ అభివృద్ధి మరియు నూతన జిల్లాల కోర్టుల మౌలిక వసతులపై కేంద్ర మంత్రులకు ఎంపీ తెన్నేటి వినతి





**న్యూఢిల్లీ/ బాపట్ల, 03 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గంలో విద్యారంగ సమగ్ర అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన మరియు ప్రతిపాదిత విద్యా ప్రాజెక్టులను వేగవంతం చేయాలని కోరుతూ లోక్‌సభ ప్యానెల్ స్పీకర్, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ న్యూఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి సమగ్ర విజ్ఞాపన పత్రం సమర్పించారు. నియోజకవర్గ పరిధిలోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అలాగే కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, ఆంధ్రప్రదేశ్‌లో పునర్విభజన ద్వారా ఏర్పడిన నూతన జిల్లాల కోర్టుల భవన నిర్మాణాలు, తగిన మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేయాల్సిందిగా ఎంపీ కోరారు.

# అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ ను అమలు చేయాలి





## ఆర్డీవోకు న్యాయవాదుల వినతి

**రేపల్లె, 03 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** న్యాయవాద వృత్తి సభ్యుల భద్రత కోసం తక్షణమే "అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్"ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా గురువారం రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) బి. శ్రీదేవికి స్థానిక న్యాయవాదులు వినతిపత్రం అందజేశారు. ది రేపల్లె అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా కోర్టు విధులు బహిష్కరిస్తున్న న్యాయవాదులు, విధి నిర్వహణలో ఉన్న లీగల్ ప్రాక్టీషనర్లకు చట్టబద్ధమైన రక్షణ కల్పించాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు మేకా పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షులు యండూరి రాజేష్, ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి జాన్ హనోక్, ట్రెజరర్ గుంటూరు విజయ కుమారి, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ ఆళ్ల సూరిబాబు, కార్యవర్గ సభ్యులు కొలుసు వీర రాఘవులు, పప్పుల జయ ప్రకాష్, మోర్ల కృష్ణారామ్, మాదాస్ పవన్ కుమార్, సీనియర్ న్యాయవాదులు దారం సాంబశివరావు, కేశన వెంకట గోపాలరావు, గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, కంచర్ల రవికుమార్, పుట్టగుంట లీలా కుమారి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# వాగ్దేవి కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు

## కొత్తవారికి స్వాగతం పలుకుతూ.. విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసిన ప్రముఖులు

**కొత్తవలస, 03 సెప్టెంబర్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** విజయనగరం జిల్లా కొత్తవలస మండలం తుమ్మకాపల్లిలోని వాగ్దేవి కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు అంగరంగ వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. నూతన విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమానికి వాగ్దేవి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కెంబూరు చంద్రమౌళి, ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు కళాశాల జీవితాన్ని సద్వినియోగం చేసు కుంటూ క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడి పనిచేసే తత్వాన్ని అల వర్చుకోవాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటిని సాధించే దిశగా ప్రతి విద్యార్థి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అలాగే గురుదేవ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్ శ్రీ రాపర్తి జగదీష్ కుమార్ అతిథిగా పాల్గొని విద్యార్థులకు విలువైన సందేశాన్ని అందించారు. విద్యార్థి దశలో ఏర్పరుచుకునే ఆలోచనలు, అలవాట్లు, లక్ష్యాలే భవిష్యత్తును నిర్ణయిస్తాయని పేర్కొంటూ,



సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీ కొటిన మహేశ్వరరావు, కళాశాల డైరెక్టర్ శ్రీ చి.హెచ్. ప్రవీణ్ కుమార్. పాల్గొని విద్యార్థుల భవిష్యత్తు, విద్యాభివృద్ధి, ఉన్నత లక్ష్యాల సాధనపై ప్రేరణాత్మకంగా మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు కళాశాల ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఫ్రెషర్స్ పార్టీ సందర్భంగా సీనియర్ విద్యార్థులు నూతన విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. విద్యార్థుల నృత్యాలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదభరితమైన




ఆటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నూతన విద్యార్థులు సైతం ఎంతో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని ఆస్వాదించారు. కళాశాల ప్రాంగణం విద్యార్థుల ఆనందోత్సాహాలతో సందడిగా మారింది. "ఫ్రెషర్స్ పార్టీ అనేది కేవలం వేడుక కాదు.. కొత్త స్నేహాలకు, కొత్త ఆలోచనలకు, కొత్త లక్ష్యాలకు నాంది" అనే సందేశంతో ఈ కార్యక్రమం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్స్ అయిన సురేష్ రాజ్ కుమార్. సతీష్ మరియు అధ్యాపకులు పాల్గొని నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి విద్యాభ్యాసం విజయవంతంగా సాగి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# మోదీని కలిసి తెలంగాణ హక్కులు అడగాలి

**కేంద్ర నిధులు, ప్రాజెక్టులపై ప్రశ్నించాలి : బీజేపీకి మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్**

**హైదరాబాద్,సెప్టెంబర్3 :** తెలంగాణలో బీజేపీ నేతలు తమ పార్టీలోని అంతర్గత విభేదాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే హైదరాబాద్‌లో కూర్చొని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం కాకుండా ఢిల్లీకి వెళ్లి ప్రధాని నరేంద్ర మోదీని నిలదీయాలని సవాల్ చేశారు. తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అనుమతులపై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని పొన్నం ప్రశ్నించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత తెలంగాణ బీజేపీ నేతలపై ఉందన్నారు. తెలంగాణ ప్రజల కోసం పోరాడే దమ్ము చూపించాలని సూచించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టులు మంజూరవుతున్న తీరును తెలంగాణ విషయంలో ఎందుకు అమలు చేయడం లేదో ఆ పార్టీ నేతలు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తేనే రాజకీయ ఉనికి కాపాడుకోవచ్చని భావించడం సరికాదన్నారు. ప్రతిపక్షంగా నిర్మాణాత్మకంగా వ్యవహరించి రాష్ట్ర హక్కుల కోసం కేంద్రాన్ని ప్రశ్నించాలని సూచించారు. గతంలో పదేళ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక బకాయిలు పెట్టినప్పుడు బీజేపీ నేతలు ఎందుకు ప్రశ్నించలేదని పొన్నం నిలదీశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లింపులు చేస్తూ పాత బకాయిలను కూడా పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తోందన్నారు. తెలంగాణకు సంబంధించిన అనేక హామీలు, నిధులు, ప్రాజెక్టులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని మంత్రి ఆరోపించారు. రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన పన్నుల వాటా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాన్ని డిమాండ్ చేస్తోందన్నారు. తెలంగాణకు పెండింగ్‌లో ఉన్న మెట్రో రైల్, నవోదయ విద్యాలయాలు, కేంద్ర పాఠశాలలు, రీజినల్ రింగ్ రోడ్ తదితర ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు, నిధులు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ బీజేపీ నేతలు ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీని కలిసి నిధులు, ప్రాజెక్టులపై స్పష్టమైన హామీ తీసుకురావాలని పొన్నం ప్రభాకర్ సూచించారు.

# చట్టబద్ధతోనే దత్తత ప్రక్రియ

**అక్రమ దత్తతకు వీలులేదు.. రాష్ట్ర హైకోర్టు కీలక తీర్పు**

**హైదరాబాద్,సెప్టెంబర్3 :** రాష్ట్రంలో బాలల సంరక్షణ కేంద్రాలు, సంక్షేమం, పునరావాసానికి సంబంధించిన వ్యవస్థల పనితీరుకు సంబంధించిన వివరాలపై హైకోర్టు బుధవారం ఆరా తీసింది. అక్రమ దత్తతకు సంబంధించిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా చట్టబద్ధ దత్తత ప్రక్రియ తప్పనిసరని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. 2 మాసాల నుంచి మూడేళ్ల వయసున్న చిన్నారులు అక్రమ దత్తతకు గురైనట్లుగా ఆరోపణలతోపాటు నమోదైన ఎఫ్ఐఆర్‌లలో అసలైన తల్లిదండ్రులను గుర్తించడంలో పోలీసుల వైఫల్యాన్ని న్యాయస్థానం ప్రశ్నించింది. ఈ మేరకు డీఎన్ఏ శాంపిల్స్ సేకరణ వంటి శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలంటూ హోంశాఖకు ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలతో వారంలోగా నివేదికను దాఖలు చేయాలని ఆదేశించింది. 2023లో దత్తత తీసుకున్న ఓ చిన్నారిని పోలీసులు స్వాధీనం చేసుకుని స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు అప్పగించడాన్ని సవాల్ చేస్తూ నల్గొండ జిల్లా సూరారం మండలానికి చెందిన ఎం.వెంకన్న దంపతులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. దీనిపై విచారించిన సింగిల్ జడ్జి రూల్స్?కు విరుద్ధంగా జరిగిన దత్తతను అనుమతించలేమంటూ పిటిషన్‌ను కొట్టివేయడంతో వెంకన్న అప్పీల్ చేశారు. ఈ పిటిషన్?పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం బుధవారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా హోంశాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్?తో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రుతి ఓజా, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి విజయేందిర బోయిలు వర్చువల్?గా హాజరై సమాధానాలిచ్చారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి నివేదిక సమర్పించేందుకు సీనియర్ న్యాయవాది బి.మయూర్‌రెడ్డిని అమికస్ క్యూరీగా హైకోర్టు నియమిస్తూ విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది. ఈ సందర్భంగా హైకోర్టు ధర్మాసనం ప్రశ్నలకు మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రుతి ఓజా సమాధానమిస్తూ అనాథలను గుర్తించి సాయం అందిస్తున్నామని తెలిపారు. అన్ని జిల్లాల్లో సీడబ్ల్యూసీ కమిటీలను 2 నెలల్లో పూర్తిచేస్తామని కోర్టుకు విన్నవించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 291 బాలల సంక్షేమ గృహాలుండగా, అందులో ప్రైవేటు ఆధ్వర్యంలో 231, ప్రభుత్వ ఆధ్వర్యంలో 60 నడుస్తున్నాయన్నారు. నేరాలకు పాల్పడిన, శిక్ష పడిన బాలల కోసం ప్రత్యేకంగా 35 సంరక్షణ కేంద్రాలున్నాయని శృతి ఓజా కోర్టుకు తెలిపారు. ఆరేళ్లలోపు పిల్లల కోసం ప్రత్యేక దత్తత కేంద్రాలు 17 ఉన్నాయని శృతిఓజా వివరించారు. అనాథలుగా, ఎవరైనా అప్పగించడం ద్వారా దొరికిన చిన్నారులను సీడబ్ల్యూసీ ముందు హాజరుపరచి, ప్రత్యేక దత్తత కేంద్రాల్లో ఉంచుతామన్నారు. నిబంధనల ప్రకారం సామాజిక దర్యాప్తు జరిపించి దత్తతకు అర్హులైనవారి వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేస్తామని ఆమె న్యాయస్థానానికి వివరించారు. పిల్లల సంక్షేమాన్ని శిశు సంక్షేమ శాఖ చూసుకుంటుందని, కేసుల్లో దర్యాప్తును మాత్రమే తాము చేపడతామంటూ హైకోర్టుకు శిఖాగోయల్ తెలిపారు. తమ శాఖలో ఎస్సీ, ఎస్టీ పిల్లల సంక్షేమాన్ని చూస్తామని విజయేందిర బోయి వివరించారు.

# సురేఖ స్వయంకృతాపరాధం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**హైదరాబాద్,సెప్టెంబర్3 :** మంత్రి పదవి నుంచి కొండా సురేఖను తొలగించడం పూర్తిగా ఆమె స్వయంకృతాపరాధమేనని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. పార్టీ, ప్రభుత్వం సురేఖకు ఎన్నో అవకాశాలు ఇచ్చినప్పటికీ, వాటిని ఆమె సద్వినియోగం చేసుకోలేకపోయారని విమర్శించారు. సొంత కుటుంబ సభ్యులను అదుపులో ఉంచుకోవడంలో సురేఖ పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ, ఆమె కుటుంబ సభ్యులు పదేపదే తీవ్రస్థాయిలో బహిరంగ విమర్శలు చేస్తూ పార్టీకి, ప్రభుత్వానికి నష్టం కలిగించేలా వ్యవహరించారని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సమయంలోనూ వారిని వారించకపోవడం సురేఖ వైఫల్యానికి నిదర్శనమన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్‌లతో కూడిన కాంగ్రెస్ అగ్రనాయకత్వం పరిస్థితిని సమగ్రంగా పరిశీలించిన తర్వాతే ఈ కఠిన నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. అధిష్ఠానాన్ని సీఎం బ్లాక్‌మెయిల్ చేశారంటూ సురేఖ చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేశారు. అలాగే, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ పదవి నుంచి తప్పించబడిన సీనియర్ నేత జి. చిన్నారెడ్డి అంశాన్ని కూడా ఈ సందర్భంగా విప్ ప్రస్తావించారు. చిన్నారెడ్డి అంటే సీఎం రేవంత్ రెడ్డికి ఎంతో గౌరవమని, గతంలో ఆయన గెలుపు కోసం రేవంత్ రెడ్డి శ్రమించారని గుర్తుచేశారు. అయితే ఎంతటి సీనియర్ నాయకులైనా సరే... పార్టీని, ప్రభుత్వాన్ని బలహీనపరిచేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని పార్టీ అధిష్ఠానం తేల్చిచెప్పినందుకే ఈ కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చిందని ఆది శ్రీనివాస్ తెలిపారు.

# బీసీ మహిళ కాబట్టే వేటు వేశారు

**సురేఖ బర్తరఫ్ పై శ్రీనివాస్ గౌడ్**

**హైదరాబాద్,సెప్టెంబర్3 :** తెలంగాణ కేబినెట్ నుంచి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేయాలనే అంశంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకత్వం తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. ఒక బీసీ మహిళా మంత్రిని పదవి నుంచి తొలిగించాలనుకోవడం దారుణమని, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపై కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల పాలనకు నిరసనగా నారాయణపేట జిల్లా కోస్గిలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన 'బీఆర్ఎస్ రైతు గర్జన' సభలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ఎంతోమంది ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు నిత్యం ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా బహిరంగంగానే మాట్లాడుతున్నారని, కానీ కేవలం ఓ బీసీ మహిళా నాయకురాలిని మాత్రమే లక్ష్యంగా చేసుకుని పదవి నుంచి తొలగించడం కాంగ్రెస్ వైఖరికి అద్దంపడుతోందని శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు.

# కాంగ్రెస్‌కు డెడ్ లైన్

**వినాయక చవితికల్లా సాగర్ నీళ్లు ఇవ్వాలి**

**లేకుంటే కోదాడ నుంచి హాలియా వరకు పాదయాత్ర చేస్తాం**

**రైతు ఉద్యమంతో ప్రభుత్వాన్ని గద్దె దించుతాం**

**మంత్రులు సాగర్ డ్యాంలో దూకితే తెలుస్తుంది.. నీళ్లున్నాయో లేవో!**

**కృష్ణా నీటిని ఆంధ్రాకు తరలించుకు పోతుంటే ప్రశ్నించలేని రాష్ట్ర మంత్రులు**

**మిర్యాలగూడ రైతు మహాధర్నాలో నిప్పులు చెరిగిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**నల్లగొండ :** నాగార్జున సాగర్ నీటి విడుదలపై సెప్టెంబర్ 14 లోగా ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వానికి డెడ్ లైన్ విధించారు. ఆ లోపు ప్రకటన చేయకపోతే సెప్టెంబర్ 14 నుండి కోదాడ నుండి హాలియా వరకు పాదయాత్ర నిర్వహిస్తానని ఆయన హెచ్చరించారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన రైతు మహాధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హైదరాబాద్ నుండి మిర్యాలగూడకు చేరు కున్న ఆయన బైపాస్ మీదుగా సభాస్థలి అయిన ఎన్ఎస్పి క్యాంపు వరకు రోడ్ షో నిర్వహించారు. ఆయనతో కలిసేందుకు రైతులు పోటీలు పడ్డారు. రోడ్ షో అనంతరం సభాస్థలికి చేరుకున్న కేటీఆర్తన ప్రసంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. కేసీఆర్ హయాంలో సాగర్ ఆయకట్టు కళకళలాడితే, నేడు పంటలు లేక దుర్భర పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ధర్నాకు పిలుపునివ్వగానే కాంగ్రెస్ ప్రభుత్వానికి చలిజ్వరం పట్టుకుందని, రైతు వ్యతిరేక కుట్రలను కచ్చితంగా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. కేసీ ఆర్ నాయకత్వంలో తెలంగాణలో రికార్డు స్థాయిలో వరి పండిందని, కానీ నేడు సాగర్ ఆయకట్టులో నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. సంతలో అగ్రాస్ పాట పాడినట్లు అడ్డగోలుగా 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, రైతు డిక్లరేషన్ పేరిట రైతు లను మభ్యపెట్టి మోసం చేశారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఇచ్చి త ప్పిన హామీలను ఎస్ఈడి స్క్రీన్ల ద్వారా ప్రదర్శించి ఎండగట్టారు.

**నీళ్లు ఉన్నా ఇవ్వడం లేదు**

నాగార్జున సాగర్ లో ప్రస్తుతం 180 టీఎంసీల నీళ్లు ఉన్నప్పటికీ, పంటలకు నీళ్లు విడుదల చేయడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. జిల్లాలో ఇద్దరు మంత్రియలున్నా నీళ్లు ఇవ్వలేకపోతున్నారని ఖబడ్దార్ అని హెచ్చరించారు. ఇక్కడ నీళ్లు లేవంటున్న మంత్రులు సాగర్ గుం డంలో దూకితే నీళ్లు ఉన్నాయో లేదో తెలుస్తుందన్నారు. సాగరాయ కట్టుకు నీరు ఇవ్వని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలను ప్రజలు నిల దీయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. వెలుగొండ ప్రాజెక్టు ద్వారా 52 టీఎంసీల నీటిని ఆంధ్రాకు తరలిస్తున్నారని, సీఎం మంత్రులు ఆంధ్రాకు గులాములై అమ్ముడుపోయారని ఆరోపించారు. 2003లోనే కేసీఆర్ పాదయాత్ర చేసి నీటిని సాధించారని గుర్తుచేశారు. కేసీఆర్ స్ఫూర్తితో మరో రైతు ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు. పది రోజుల గడువులోగా సాగర్ నీటి విడుదలపై ప్రభుత్వం స్పందిం చకపోతే లక్షలాది మంది రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించా రు. మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా నీటిని ఏపీ ప్రభుత్వం అక్రమంగా తరలించిపోతున్నా కనీసం ప్రశ్నించలేనిచేతగాని సీఎం రైతులకు అండగా ఉంటానని మోసపు మాటలు మాట్లా డుతున్నాడని దుయ్యబట్టారు. జిల్లాకు చెందిన భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన శాఖకు సంబంధించిన విషయాలపై కూడా స్పష్టత లేకుండా ఉన్నాడని విమర్శించారు. సాగ -సాగర్ లో 180 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నా ప్రభుత్వం సాగర్ ఎడమ కాలువకు ఎందుకు సాగునీటిని విడుదల చేయడం లేదో రైతాంగానికి స్పష్టంగా చెప్పాలని జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. మిర్యాలగూడ, కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలు, ఖమ్మం జిల్లాలో లక్షలాది ఎకరాలకు సాగునీరు అం దించే సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయకపోవడం వల్ల లక్షలాది ఎకరాలు బీడు భూములుగా మారిపోయాయని ఆయన అవే దన వ్యక్తం చేశారు. ప్రభుత్వ చేతగానితనంపై సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలోని రైతాంగంతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని జగదీశ్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, రమావత్ రవీంద్ర కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, గాదరి కిషోర్ కుమార్, నోముల భగత్, మాజీ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

**పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తాం**

పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తామని

వీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు (కేటీఆర్) హామీ ఇచ్చారు. మిర్యాలగూడ సభకి వెళ్తున్న కేటీఆర్ను ఎంజి యూనివర్సి టీ వద్ద పాలిటెక్నిక్ విద్యార్థులు కలిసి తమ సమస్యలను వివరించారు. పాలిటెక్నిక్ కళాశాలల భూములు, విద్యా సంస్థలభవిష్యత్తు, సాంకేతిక విద్యకు సంబంధించిన అంశాలపై విద్యార్థులు కేటీఆర్ దృష్టికి తీసుకు వచ్చారు. తమ సమస్యకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన సమాధానం రావాల్సిన అవసరం ఉందని వారు కోరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 7 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమా వేశాల్లో విద్యార్థుల సమస్యను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటా మని తెలిపారు. ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇచ్చే వరకు, సమస్యపై పూర్తి స్పష్టత వచ్చే వరకు వదిలిపెట్టబోమని హామీ ఇచ్చారు. పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్న ప్రాంతాల్లోని విలువైన భూములపై ప్రభు త్వ దృష్టి ఉందనే ఆందోళనను కూడా కేటీఆర్ ప్రస్తావించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సాంకేతిక విద్యను మరింత బలోపేతం చేసే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జర్మనీ తరహాలో చదువుతోపాటు పని అనుభవం పొందే డ్యూయల్ ప్రోగ్రా మ్లు, అప్రెంటిస్ షిప్లు, ప్రాక్టీస్ స్కూల్స్ వంటి విధానాలను అమలు చేసే అవకాశాలు ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. విద్యార్థులకు మెరు గైన సాంకేతిక నైపుణ్యాలు అందించే విధానాలపై ప్రభుత్వం దృష్టి పెట్టా లని సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవస రం లేదని, వారి సమస్యపై అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ గట్టిగా మాట్లా డుతుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు.

# భీమ్‌రెడ్డిపై ఈడీ మనీలాండరింగ్ కేసు

**బినామీల పేర్లతో 20కి పైగా చర, స్థిరాస్తులు**

**పలు ప్రాంతాల్లో భారీగా బినామీ ఆస్తులు**

**పక్కా ఆధారాలు సేకరిస్తున్న అధికారులు**

**హైదరాబాద్,సెప్టెంబర్3 :** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సస్పెన్షన్‌కు గురైన డీఎస్పీ భీమ్‌రెడ్డిపై, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించింది. అక్రమ ఆస్తులను కూడబెట్టిన కేసుకు సంబంధించి ఏసీబీ అధికారులు గతనెల 6న డీఎస్పీ భీమ్‌రెడ్డిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ అరెస్ట్ అనంతరం ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో కీలకమైన అస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. భీమ్‌రెడ్డి విధి నిర్వహణలో ఉండగా అక్రమ మార్గాల్లో దాదాపు రూ.150 కోట్ల విలువైన ఆస్తులను సంపాదించుకున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఆయనతో పాటు బీనామీల పేర్లతో 20కి పైగా చర, స్థిరాస్తులు కల్గి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. భీమ్‌రెడ్డి సంపాదించిన ఈ భారీ అస్తులు కేవలం ఒకే ప్రాంతానికి పరిమితం కాకుండా పలు ప్రాంతాల్లో విస్తరించి ఉన్నట్లు తేల్చారు. మణికొండ, గచ్చిబౌలి, తెల్లాపూర్, పటాన్‌చెరు, నాగోలు, మోమిన్‌పేట్, జహీరాబాద్, కర్ణాటకలోని బెంగళూరులోనూ ఖరీదైన ఆస్తులను గుర్తించారు. ఈ ఆస్తుల్లో సింహభాగం నేరుగా ఆయన పేరు మీద కాకుండా బినామీల పేర్లపై కొనుగోలు చేసినట్లు ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. ఏసీబీ దర్యాప్తులో భారీగా బినామీ ఆస్తులు బయటపడటంతో ఈ అంశంపై ఈడీ దృష్టిసారించింది. అవినీతి ద్వారా అక్రమంగా సంపాదించిన మనీలాండరింగ్ ఏ విధంగా మళ్లించారనే కోణంలో ఈడీ అధికారులు లోతుగా ఆరా తీస్తున్నారు. ఆస్తుల కొనుగోలు తీరు, భారీ నగదు లావాదేవీలు, ఆ నిధుల మూలాలపై పక్కా ఆధారాలను ఈడీ అధికారులు సేకరిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి ఆదాయపు పన్ను శాఖ బినామీ ప్రొహిబిషన్ యూనిట్ కూడా భీమ్‌రెడ్డిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతోంది. ఈడీ దర్యాప్తు తుది దశకు చేరుకున్న నేపథ్యంలో, త్వరలోనే భీమ్‌రెడ్డితో పాటు ఆయన బినామీలకు కూడా ఈడీ అధికారులు విచారణ నిమిత్తం నోటీసులు జారీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం భీంరెడ్డి నివాసముంటున్న విల్లాను 2024లో రూ.4.5 కోట్ల రిజిస్ట్రేషన్ వాల్యూతో కొనుగోలు చేసినప్పటికీ ఇంకా రిజిస్ట్రేషన్ పూర్తి చేయలేదని కొద్ది రోజుల క్రితం నిర్వహించిన సోదాల్లో ఏసీబీ గుర్తించింది. గచ్చిబౌలి జయభేరి పైన్ వ్యాలీలోని 3400 చదరపు అడుగుల క్రాంతి సియోన్ అపార్ట్?మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌ను బినామీ విష్ణువర్ధన్ రెడ్డి పేరుతో కొనుగోలు చేయించినట్లు ఏసీబీ గతంలో తెలిపింది. 2023లో పటాన్‌చెరు డీఎస్పీగా పని చేస్తున్న సమయంలో ముత్తంగిలో రెండు ఇళ్లు కొనుగోలు చేసి బినామీ ఇంద్రకరణ్‌రెడ్డి పేరుతో రిజిస్ట్రేషన్ చేయించినట్లుగా తేలింది. ప్రస్తుతం ఉపయోగిస్తున్న కారు సురేశ్? అనే బినామీ పేరుతో కొనుగోలు చేసినట్లు అవినీతి నిరోధక శాఖ గుర్తించింది. 2007లో గచ్చిబౌలి టెలికాంనగర్‌లోని 244 గజాల ప్లాటును తన తండ్రి పేరుతో కొనుగోలు చేయించి, 2010లో గిఫ్ట్ సెటిల్‌మెంట్ ద్వారా తిరిగి తన పేరుకు మార్చుకున్నాడు. 2012లో ఓ ఇంటిని రూ.45 లక్షలకు కొని అదే స్థలంలో జీ-ప్లస్ 12తో పాటు పెంట్ హౌస్ నిర్మించి తన ఆధీనంలోనే ఉంచుకున్నాడు. ఆస్తి పన్ను, విద్యుత్ బిల్లులు ఇప్పటికీ భీంరెడ్డి పేరుతోనే చెల్లిస్తున్నట్లు ఏసీబీ గుర్తించింది.

# పరకాల నుంచి ముఖ్యమంత్రి పోటీ చేయాలి

**రేవంత్ రెడ్డికి సవాల్ విసురుతున్నా**

**నా తల్లికి అన్యాయం జరిగింది**

**బర్తరఫ్ నన్ను తీవ్రంగా బాధించింది**

**మా అమ్మ గొంతును ఎవరూ నొక్కలేరు**

**సురేఖ కుమార్తె కొండా సుస్మిత ఫైర్**

**హైదరాబాద్,సెప్టెంబర్3 :** తెలంగాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బర్తరఫ్ చేయడం రాజకీయంగా పెను సంచలనం సృష్టించింది. ఈ నిర్ణయంపై సురేఖ కుమార్తె సుస్మిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తల్లికి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆమె శాపనార్థాలు పెట్టారు. తల్లి బర్తరఫ్‌పై స్పందించిన సుస్మిత "నా తల్లికి అన్యాయం జరిగింది. ఆమె పట్ల అనుసరించిన తీరు నన్ను తీవ్రంగా బాధించింది. మా అమ్మ గొంతును ఎవరూ నొక్కలేరు. నేను రేవంత్ రెడ్డిని శపిస్తున్నాను" అని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, "నా తల్లి ప్రాతినిధ్యం వహిస్తున్న పరకాల నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని రేవంత్ రెడ్డికి సవాల్ విసురుతున్నాను" అని పేర్కొన్నారు. గతంలో తాను చేసిన వ్యాఖ్యలు కేవలం వ్యక్తిగత హోదాలో ఒక వ్యక్తిని ఉద్దేశించినవే తప్ప, ఏ పార్టీకి వ్యతిరేకం కాదని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడికి సంబంధించిన ఓ షెల్ కంపెనీకి తక్కువ ధరకు విలువైన భూములను కేటాయించారని సుస్మిత చేసిన ఆరోపణలతో ఈ వివాదం మొదలైంది. దీనికి తోడు, టికెట్ల కేటాయింపులో నగదు ప్రమేయం ఉందంటూ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ దుమారాన్ని మరింత పెంచాయి. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం జోక్యం చేసుకుని, కొండా సురేఖ తొలగింపునకు ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించడంతో పాటు, చిన్నారెడ్డి నియామకాన్ని కూడా రద్దు చేశారు. ఈ మేరకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు సిఫార్సులు పంపారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలతో తనకు ఎటువంటి సంబంధం లేదని కొండా సురేఖ గతంలోనే ప్రకటించినప్పటికీ, ఆమెపై వేటు తప్పలేదు.

# భారత ఆర్థిక వృద్ధి వల్ల ప్రపంచానికి కొత్త అవకాశాలు



భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు
మోదీ, బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ మధ్య చర్చలు
భారత్, బెల్జియం మధ్య పలు కీలక ఒప్పందాలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 3(ఆర్ఎన్ఎ): ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక, ఆర్థిక అనిశ్చితులు కొనసాగుతున్న వేళ భారత్, బెల్జియం ద్వైపాక్షిక సంబంధాలను మరింత వ్యూహాత్మక స్థాయికి తీసుకెళ్లాలని నిర్ణయించాయి. ప్రధాని నరేంద్ర మోదీ, బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ మధ్య గురువారం విస్తృత చర్చలు జరిగాయి. అందులో వాణిజ్యం, రక్షణ, కీలక ఖనిజాలు, క్లీన్ ఎనర్జీ, అధునాతన సాంకేతికత వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. రెండు దేశాల మధ్య సహకారాన్ని మరింత విస్తరించేందుకు పలు నిర్ణయాలు తీసుకున్నారు. చర్చల అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ ప్రపంచ పరిస్థితులు, భారత్ ఆర్థిక ప్రగతి, శాంతి-భద్రత వంటి అంశాలపై మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచం తీవ్ర మార్పులు, అనిశ్చితితో కూడిన పరిస్థితులను ఎదుర్కొంటోందని అన్నారు. ఆహారం, ఇంధనం, సరఫరా వ్యవస్థల నుంచి దాదాపు ప్రతి రంగంపైనా అంతర్జాతీయ పరిణామాల ప్రభావం పడుతోందని మోదీ పేర్కొన్నారు. పలు ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ తన వేగాన్ని కొనసాగిస్తోందని చెప్పారు. ఇటీవల ముగిసిన త్రైమాసికంలో భారత్ 7.8 శాతం ఆర్థిక వృద్ధిని నమోదు చేసిందని వెల్లడించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ వృద్ధి కొనసాగడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు. దేశ ఆర్థిక ప్రగతి ఇప్పుడు ప్రపంచానికి విశ్వాసాన్ని కలిగించడంతో పాటు కొత్త అవకాశాలకు దారితీస్తోందని మోదీ అన్నారు. ఇక ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న యుద్ధాలు, ఉద్రిక్తతలపైనా ఇరువురు నేతలు చర్చించారు. ఉక్రెయిన్, పశ్చిమాసియా ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులపై భారత్ వైఖరిని మోదీ మరోసారి స్పష్టం చేశారు. అంతర్జాతీయ వివాదాలకు చర్చలు, దౌత్యం, న్యాయపాలన ఆధారంగా పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఉందన్నారు. ఉక్రెయిన్ లేదా పశ్చియాసియా అయినా ఘర్షణలు త్వరగా ముగిసి శాంతి నెలకొనేందుకు చేపట్టే ప్రయత్నాలకు భారత్?, బెల్జియం మద్దతు ఇస్తాయని తెలిపారు. ఉగ్రవాదంపై కూడా ఇరుదేశాలు ఒకే వైఖరిని కలిగి ఉన్నాయని మోదీ చెప్పర్లు. ఉగ్రవాదాన్ని ఏ రూపంలో ఉన్నా నిర్మూలించేందుకు కలిసి పనిచేయడం రెండు దేశాల ఉమ్మడి బాధ్యతగా పేర్కొన్నారు. భారత్?, బెల్జియం మధఅయ భవిష్యత్ సహకారంలో క్లీన్ ఎనర్జీ, సురక్షితమైన సరఫరా వ్యవస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. పునరుత్పాదక ఇంధన రంగానికి సంబంధించి ఇరుదేశాల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఇది సుస్థిర ఇంధన రంగంలో ద్వైపాక్షిక భాగస్వామ్యానికి మరింత ఊతమిస్తుందని మోదీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కీలక ఖనిజాలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ రంగంపైనా ఇరుదేశాలు దృష్టి సారించాయి. ఖనిజాల ప్రాసెసింగ్, రీసైక్లింగ్‌లో సహకారాన్ని పెంచుకోవాలని నిర్ణయించినట్లు ప్రధాని తెలిపారు. సరఫరా వ్యవస్థలను బలోపేతం చేసేందుకు ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. అధునాతన సాంకేతిక రంగంలోనూ భారత్, బెల్జియం మధ్య సహకారానికి విస్తృత అవకాశాలున్నాయని ప్రధాని మోదీ చెప్పారు. ముఖ్యంగా సెమీకండక్టర్ రంగంలో బెల్జియం సాంకేతిక నైపుణ్యం, భారత్ వద్ద ఉన్న విస్తృత స్థాయి ఉత్పత్తి సామర్థ్యం ఒకదానికొకటి అనుకూలంగా ఉంటాయని పేర్కొన్నారు.

రక్షణ రంగంలోనూ భాగస్వామ్యాన్ని పెంచుకునేందుకు ఇరుదేశాలు ఆసక్తి చూపాయి. ఆధునిక రక్షణ సాంకేతికత పరికరాల తయారీ, పరిశ్రమల మధ్య భాగస్వామ్యానికి అవకాశాలను అన్వేషించున్నాయి. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రెండు దేశాల సంబంధాలకు కొత్త అవకాశాలను తెరుస్తుందని బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ అన్నారు. భారత్, యూరప్ మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం కావడానికి ఈ ఒప్పందం కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. భారత్, యూరోపియన్ యూనియన్ ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య శక్తుల్లో రెండుగా ఉన్నాయని మోదీ గుర్తుచేశారు. రెండు పక్షాల మధ్య పెరుగుతున్న సహకారం ప్రపంచ స్థిరత్వం, ఆర్థిక వృద్ధి, ఉమ్మడి అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.

# ఇరాన్‌ను అణుశక్తిగా మారకుండా నిరోధిస్తాం

**ఏ దేశమూ ఇరాన్‌కు సహాయం చేయకూడదు**

**ఇరాన్‌కు సాయం చేసే దేశాలపై ఆంక్షలు విధిస్తాం**

**ఇరాన్‌తో వాణిజ్యంపై భారత్‌కు అమెరికా హెచ్చరిక!**

**మోదీ, ఇరాన్ అధ్యక్షుడు భేటీ నేపథ్యంలో వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ :** ఇరాన్‌తో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోబోతోందన్న వార్తలను అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కొట్టిపారేశారు. అయితే, అమెరికా ఆంక్షలను తప్పించుకోవడానికి ఇరాన్‌కు ఏ దేశం సహకరించినా, ఆ దేశం కూడా తీవ్రమైన ఆంక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన గట్టిగా హెచ్చరించారు. కిర్గిజ్‌స్థాన్‌లోని బిష్కెక్‌లో జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో భేటీ అయిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "భారత్, ఇరాన్ మధ్య వాణిజ్య ఒప్పందం ఉందని నేను అనుకోవడం లేదు" అని రూబియో ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. అయితే, ప్రపంచంలోని చాలా దేశాలు తమ విదేశాంగ విధానాలను స్వతంత్రంగా రూపొందించుకుంటాయని, ఇరాన్‌తో సంప్రదింపులు జరుపుతాయని ఆయన అంగీకరించారు. అవసరమైనప్పుడు ఇరాన్ ప్రభుత్వ ప్రతినిధులతో తాము కూడా చర్చలు జరిపినట్లు ఆయన గుర్తుచేశారు. అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతంలో చేసిన హెచ్చరికను రూబియో పునరుద్ఘాటించారు. "అమెరికా ఆంక్షలను తప్పించుకోవడానికి ఇరాన్‌కు ఏ దేశం సాయం చేయకూడదు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడానికి, అణ్వాయుధాన్ని నిర్మించడానికి అవసరమైన ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలను ఇరాన్‌కు కల్పించకూడదు. ఒకవేళ ఏవైనా దేశాలు అలా చేస్తే, వాటిపై కూడా మేము ఆంక్షలు విధించాల్సి వస్తుంది" అని రూబియో హెచ్చరించారు. ట్రంప్ యంత్రాంగం ప్రధాన లక్ష్యం ఇరాన్‌ను అణ్వాయుధ శక్తిగా మారకుండా నిరోధించడమేనని రూబియో స్పష్టం చేశారు. "అధ్యక్షుడిగా ట్రంప్ ఉన్నంత కాలం ఇరాన్‌ను అణ్వస్త్ర దేశంగా మారేందుకు ఎప్పటికీ అనుమతించం" అని ఆయన అన్నారు. ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ప్రాథమికంగా ఆర్థిక ఆంక్షలను ఉపయోగిస్తామని, అయితే అవసరమైతే సైనిక చర్యకు కూడా వెనుకాడబోమని ఆయన తెలిపారు. ఇరాన్ తన ఆర్థిక వనరులను దేశ ప్రజల సంక్షేమానికి కాకుండా ఉగ్రవాదం, అణ్వాయుధాల కోసమే ఖర్చు చేస్తోందని రూబియో ఆరోపించారు. గత ఆరు నెలలుగా పశ్చిమాసియాలో అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇటీవలి వారాల్లో ఇరు దేశాల మధ్య ఘర్షణలు పెరిగాయి. ఇరాన్ లక్ష్యాలపై రాత్రికి రాత్రే భారీ దాడులు చేశామని, అవసరమైతే మరోసారి దాడికి సిద్ధంగా ఉన్నామని అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. మరోవైపు, ఇరాన్ కూడా వెనక్కి తగ్గడం లేదు. తమ దేశం యుద్ధరంగంలో, దౌత్యపరంగా, ఆర్థిక దిగ్బంధనాన్ని ఎదుర్కోవడంలో కొత్త వ్యూహాన్ని అవలంబించిందని ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ మొహసెన్ రెజాయీ హెచ్చరించారు. తమ కొత్త వ్యూహం అమెరికా పునాదులను కదిలిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

# మరింత పెరిగిన నేపాల్ మృతుల సంఖ్య

**1,252 మంది ఆకస్మిక వరదల్లో మృతి**

**ఇంకా దొరకని 4,800 మంది ఆచూకీ**



**న్యూఢిల్లీ:** నేపాల్ ప్రకృతి విలయంలో మృతుల సంఖ్య ఏకంగా 1,252కి చేరింది. విపత్తు జరిగి వారం రోజులు దాటినా వేలాది మంది ఆచూకీ ఇంకా తెలియరాలేదు. అదే సమయంలో ప్రభావిత ప్రాంతాల నుంచి మరిన్ని మృతదేహాలను అధికారులు వెలికితీశారు. నేపాల్ పోలీసులు విడుదల చేసిన గణాంకాల ప్రకారం చిత్వాన్ జిల్లాలో 355, నవల్‌పరాసి తూర్పులో 218, నవల్‌పరాసి పశ్చిమంలో 208, నువాకోట్ జిల్లాలో 177 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా రసువా జిల్లాలో 127, గోర్ఖాలో 69, ధాడింగ్‌లో 60, తహనులో 38 మృతదేహాలను వెలికితీశారు. మరోవైపు నేపాల్ సైన్యం నేతృత్వంలోని సంయుక్త సహాయక బృందాలు గురువారం తొమ్మిదో రోజు కూడా తమ గాలింపు, సహాయక చర్యలను కొనసాగించాయి. దాదాపు 4,800 మందికి పైగా గల్లంతయ్యారని అధికారులు వెల్లడించారు. సహాయక చర్యల్లో 11,993 మందిని రక్షించినట్లు తెలిపారు. వరద బీభత్సం సృష్టించిన ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. శిథిలాలు తొలగిస్తున్న కొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి. గుర్తుపట్టలేనతంగా ఉన్న మృతదేహాలను ఐచీూ పరీక్షలకు పంపుతున్నారు. నిర్ధరించిన వాటిని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారు. 1,113 మృతదేహాల పోస్టుమార్టం, న్యాయపరమైన ప్రక్రియలను పూర్తి చేశామని నేపాల్ పోలీసులు వెల్లడించారు. గుర్తుతెలియని 911 మృతదేహాల వెబ్‌సైట్‌లో ఉంచారు. గల్లంతైన తమవారు ఇక తిరిగిరారని భావించిన కుటుంబ సభ్యులు పశుపతి ఆర్యఘాట్ వద్ద ప్రతీకాత్మక దహన సంస్కారాలు నిర్వహించారు. వరదల్లో కొట్టుకుపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆశిస్తూ ప్రార్థనలు చేస్తున్నారు. మరోవైపు నువాకోట్‌లోని బిదూర్‌లో వరద వల్ల రోడ్లు కొట్టుకుపోగా నేపాల్ ఆర్మీ త్రిశూలీ నదిపై తాత్కాలికంగా జిప్‌లైన్ ఏర్పాటు చేసింది. జిప్‌లైన్ ద్వారా ప్రజల్ని నదికి ఒకవైపు నుంచి మరోవైపు తరలిస్తోంది. విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో 21,314 మంది భద్రతా సిబ్బంది ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. అయితే, భోటేకోశీ, త్రిశూలీ నదులపై ఉన్న జల విద్యుత్ ప్రాజెక్టుల భూగర్భ సొరంగాల్లో భారీగా బురద పేరుకుపోవడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. సొరంగాల మార్గాలు కూడా ఎక్కడున్నాయో గుర్తించడం కష్టంగా ఉందని అధికారులు చెబుతున్నారు. వివిధ హైడ్రోపవర్ ప్రాజెక్టుల నుంచి 947 మంది కార్మికులు గల్లంతయ్యారు. ప్రాణాలతో ఉన్నవారిని రక్షించేందుకు అన్నివనరులు వాడుతున్నామని నేపాల్ హోంమంత్రి సుడాన్ గురుంగ్ తెలిపారు. దీనికితోడు సింధుపాల్‌చోక్‌లో 60.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం సహా రసువా, నువాకోట్, ధాడింగ్ తదితర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీవర్షాలు కురుస్తుండటంతో రెస్క్యూ ఆపరేషన్‌కు సవాల్‌గా మారింది. నేపాల్‌లో జరుగుతున్న సహాయక, పునరావాస చర్యలకు మద్దతుగా భారత్, చైనా సహా పలు దేశాలు పెద్ద ఎత్తున ఆహారం, మందులు, ఇతర సహాయక సామగ్రిని పంపిస్తున్నాయి. తాజాగా అమెరికా రెండో విడత మానవతా సామగ్రిని పంపించింది. ఈ మేరకు గురువారం రెండు అమెరికా సైనిక కార్గో విమానాలను పంపినట్లు భారత్?లో అమెరికా రాయబారి సెర్గియో గోర్? సోషల్ మీడియాలో వెల్లడించారు. నేపాల్ నేతృత్వంలోని గాలింపు, సహాయక, పునరుద్ధరణ చర్యలకు మద్దతుగా 5,000 ప్రత్యేక విపత్తు బాధితుల పునరుద్ధరణ సామాగ్రి, 500 ప్రథమ చికిత్స కిట్లు, స్ట్రెచర్లు, ఫ్రంట్-ఎండ్ లోడర్లను పంపించామని తెలిపారు. వరద సహాయక చర్యల కోసం ఇప్పటికే ప్రకటించిన 3.6 మిలియన్ డాలర్ల అమెరికా సహాయాన్ని అందించామని గోర్ చెప్పారు. కాగా, భారత్ బుధవారమే మరో 5 టన్నుల ఔషధాలను నేపాల్‌కు పంపింది. దీంతో పాటు ప్రత్యేక పరికరాలను, 11 మంది నిపుణులను తీసుకొని ఐదో విమానం నేపాల్‌కు వెళ్లింది. ఇప్పటి దాకా 166 మంది భారతీయులను సహాయక సిబ్బంది రక్షించారు.

# జన్మతః పౌరసత్వ ఆంక్షల ఆదేశాలు నిలిపివేత

**సుప్రీంకోర్టులోనూ ట్రంప్‌నకు ఎదురుదెబ్బ**

**న్యూఢిల్లీ :** జన్మతః పౌరసత్వంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు మరోసారి న్యాయస్థానంలో చుక్కెదురైంది. అమెరికాలో జన్మించే విదేశీ వలసదారుల పిల్లలకు సహజంగా లభించే పౌరసత్వంపై ఆంక్షలు విధించేందుకు ట్రంప్ జారీ చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వుల అమలును యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్టు నిలిపివేసింది. 'బర్త్ టూరిజం'ను అడ్డుకోవడంతో పాటు, అక్రమ వలసదారులు, తాత్కాలిక వీసాలపై ఉన్నవారి పిల్లలకు జన్మతః పౌరసత్వం లభించకుండా పరిమితులు తీసుకురావాలని ట్రంప్ ఇటీవల కొత్త ఉత్తర్వులపై సంతకం చేసిన విషయం తెలిసిందే. ఇదే అంశంపై ఇటీవల ట్రంప్‌నకు సుప్రీంకోర్టులోనూ ఎదురుదెబ్బ తగిలింది. అమెరికాలో జన్మించిన పిల్లలకు వారి తల్లిదండ్రుల వలస స్థితితో సంబంధం లేకుండా పౌరసత్వ హక్కు కల్పించే రాజ్యాంగ నిబంధనలను ట్రంప్ పరిమితం చేయాలని ప్రయత్నించారు. అయితే ఆంక్షలపై న్యాయపరమైన వివాదం కొనసాగుతుండగా, ఆయన తీసుకొచ్చిన తాజా ఉత్తర్వులపైనా కోర్టు జోక్యం చేసుకుంది. దీంతో విదేశీ వలసదారుల పిల్లలకు జన్మతః పౌరసత్వాన్ని నిరాకరించాలన్న ట్రంప్ ప్రభుత్వ ప్రయత్నాలకు మరోసారి అడ్డంకి ఏర్పడింది. వాషింగ్టన్ డిసి ఫెడరల్ కోర్టులో జరిగిన ఈ విచారణలో జడ్జి డెబోరా బోర్డ్‌మన్ కీలకమైన అంశాలను ప్రస్తావించారు. ట్రంప్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నూతన విధానం గత వేసవిలో అమెరికా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పునకు విరుద్ధంగా ఉందని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు గతంలో స్పష్టం చేసిన మార్గదర్శకాలను ఉల్లంఘించేలా ఈ తాజా ఉత్తర్వులు ఉన్నాయని, ఇవి రాజ్యాంగబద్ధంగా నిలబడే అవకాశం లేదని అభిప్రాయపడ్డారు. అయితే, ఈ తీర్పులో కోర్టు ఒక వెసులుబాటు కూడా కల్పించింది. భవిష్యత్తులో విధానాల అమలుపై ఫెడరల్ ఏజెన్సీలు తమ అంతర్గత మార్గదర్శకాలను సిద్ధం చేసుకోవడానికి మాత్రం అభ్యంతరం చెప్పలేదు. ఈ నిలుపుదల ఉత్తర్వులు ఈ కేసులో పిటిషనర్లుగా పోరాడుతున్న అర్హులైన వర్గానికి మాత్రమే వర్తిస్తాయని కోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ ఈ ఉత్తర్వులను నిలిపివేయకపోతే, సుప్రీంకోర్టు గతంలో పౌరులుగా గుర్తించిన చిన్నారులు సైతం జన్మహక్కు పౌరసత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని న్యాయమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, ఈ జడ్జిని మాజీ అధ్యక్షుడు జో బైడెన్ నియమించడం గమనార్హం. అమెరికాలో జన్మించే ప్రతి ఒక్కరికీ పౌరసత్వం కల్పించే 14వ సవరణ నిబంధనలను పరిమితం చేయాలన్నది డొనాల్డ్ ట్రంప్ ఆలోచన. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ అంశాల్లో అజెండాలో ప్రధానాంశంగా పెట్టుకున్నారు. తల్లిదండ్రుల వలసదారుల హోదాతో సంబంధం లేకుండా అమెరికా గడ్డపై పుట్టిన ప్రతీ శిశువుకు పౌరసత్వం లభించే ఈ చట్టానికి పరిమితులు విధించాలని ట్రంప్ మొదటి నుంచీ ప్రయత్నిస్తున్నారు. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఒక వసలదారులపై కఠినంగా వ్యవహరిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్నవారు లేదా తాత్కాలిక వీసాలపై వచ్చి సంతానం కన్నట్లయితే, ఆ పిల్లలకు పౌరసత్వం ఇవ్వబోమని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే, ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారించిన యూఎస్ సుప్రీంకోర్టు ఈ ఏడాది వేసవిలో వాటిని కొట్టివేసింది. ఆ ఆదేశాలు రాజ్యాంగ విరుద్ధమని తేల్చిచెప్పింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులను తోసిపుచ్చినప్పటికీ ట్రంప్ వెనక్కి తగ్గలేదు. ఆగస్టులో మరో రూపంలో అదే కార్యనిర్వాహక ఉత్తర్వులను జారీ చేశారు. తల్లిదండ్రులు అమెరికా పౌరులు కానప్పుడు, ఒకవేళ ఆ తల్లిదండ్రులలో ఎవరైనా 'శత్రు దేశ వలసదారులు', 'విదేశీ ప్రభుత్వ ఉద్యోగులు' లేదా చట్టవిరుద్ధమైన 'బర్త్ టూరిజం' కింద అమెరికాకు వచ్చినవారైతే, ఆ పిల్లలకు జన్మహక్కు పౌరసత్వాన్ని నిరాకరించాలని నిబంధనల్లో చేర్చారు. తొలి ఉత్తర్వులతో పోలిస్తే పరిధిని తగ్గించినప్పటికీ, ఇది కూడా పరోక్షంగా 14వ సవరణను ఉల్లంఘించేలా ఉందని కోర్టు అభిప్రాయపడింది.

# హర్మూజ్ పేరును 'ట్రంప్' జలసంధిగా మారుస్తాం

**అది అమెరికా కంట్రోల్‌లోనే ఉంది : డొనాల్డ్ ట్రంప్**

**ఇరాన్ రాడార్, క్షిపణి వ్యవస్థలను ధ్వంసం చేసాం**

**న్యూఢిల్లీ:** ఇరాన్‌తో యుద్ధం కొనసాగుతున్న వేళ హర్మూజ్ జలసంధి పేరును ట్రంప్ జలసంధిగా మారుస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్‌లో ఓ పోస్ట్ పెట్టారు. హర్మూజ్ జలసంధి ఇప్పుడు అమెరికా నియంత్రణలో ఉందని, దానిపేరును ట్రంప్ జలసంధిగా మారిస్తే ఎలా ఉంటుందని అన్నారు. అమెరికా మాదిరిగా అది కూడా మునుపటి కంటే మరింత హాట్‌గా మారుతుందని ట్రంప్ వ్యాఖ్యానించారు. హర్మూజ్ జలసంధిపై సార్వభౌమాధికారం అమెరికాదేనని కొంతకాలంగా ప్రకటనలు చేస్తున్న ట్రంప్ దాన్ని అమెరికాలో కొత్త భూభాగంగా చూపుతూ ఇటీవల సోషల్ మీడియాలో ఓ మ్యాప్‌ను పోస్ట్ చేశారు. ఫిబ్రవరి 28న ఇజ్రాయెల్‌తో కలిసి ట్రంప్ ప్రారంభించిన యుద్ధానికి ప్రతీకారంగా ప్రపంచ చమురు రవాణాకు కీలకంగా ఉన్న హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. దీంతో అంతర్జాతీయ చమురు సరఫరాపై ప్రభావం పడే పరిస్థితి ఏర్పడింది. భౌగోళిక ప్రాంతాల పేర్లను మార్చటం ట్రంప్‌నకు ఇదే కొత్తకాదు. కెనడాతో వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో సరిగ్గా వారంక్రితమే లేక్ అంటారియోను లేక్ అమెరికాగా మారుస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. అంతకుముందు అమెరికా అధ్యక్షునిగా రెండోసారి అధికారం చేపట్టిన మొదటిరోజే గల్ఫ్ ఆఫ్ మెక్సికోను గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మార్చారు. మరోవైపు ఇరాన్‌పై ప్రారంభించిన యుద్ధం ఎక్కుగా కాలం కొనసాగుతుందని తాను భావించడం లేదని ట్రంప్? అన్నారు. స్థానిక కాలమానం ప్రకారం బుధవారం ఓవల్ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడిన ట్రంప్, హర్మూజ్ జలసంధి చుట్టూ ఇరాన్ ఏర్పాటు చేసిన సైనిక వ్యవస్థలను అమెరికా ధ్వంసం చేసిందని చెప్పారు. హర్మూజ్ జలసంధి వెంబడి రాడార్?, క్షిపణి సంబంధిత వ్యవస్థలతో సహా కొత్తగా ఏర్పాటు చేసిన సైనిక పరికరాలను లక్ష్యంగా చేసుకుని, అమెరికా గత రాత్రి ఇరాన్?పై చాలా తీవ్రమైన దాడి చేసిందని తెలిపారు. అలాగే హర్మూజ్? జలసంధిపై అమెరికాకు బలమైన నియంత్రణ ఉందని అన్నారు. హర్మూజ్ జలసంధిలో మందుపాతరలు అమర్చేందుకు ఇరాన్ ప్రయత్నిస్తోందని, ఇందుకోసం ప్రత్యేక రాకెట్‌ను నిర్మిస్తున్నారని ఆరోపించారు.హర్మూజ్ జలసంధి నుంచి భారీగా చమురును తరలించే నౌకలను బయటకు తీసుకురావడం కొనసాగిస్తున్నామని ట్రంప్ చెప్పారు. అమెరికా దళాలు వ్యూహాత్మక జలమార్గంలో అమర్చిన మందుపాతరలను తొలగించినట్లు పేర్కొన్నారు. లక్షలాది బ్యారెళ్ల చమురును మోసుకెళ్లే నౌకలు ఈ ప్రాంతం గుండా ప్రయాణిస్తుంటాయని, వాటి రాకపోకలకు ఆటంకం లేకుండా చూడటంపై అమెరికా దృష్టి సారించిందని తెలిపారు. హర్మూజ్ జలసంధిలో రాడార్, క్షిపణి వ్యవస్థలతో పాటు మందుపాతరలు అమర్చే సామర్థ్యాలను ఇరాన్ తిరిగి ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నిస్తోందని ట్రంప్ ఆరోపించారు. అంతే కాకుండా తమకు ఎప్పుడు కావాలంటే అప్పుడు అమెరికా యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉందని ట్రంప్ స్పష్టం చేశారు.

# నల్సార్ యూనివర్సిటీ విద్యార్థులకు భారీ ఊరట

**న్యూఢిల్లీ:** న్యాయ విద్యార్థులపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే చట్టపరమైన అధికారం భారత బార్ కౌన్సిల్ (బీసీఐ)కు లేదని సుప్రీంకోర్టు గురువారం స్పష్టం చేసింది. ఈ మేరకు నల్సార్ యూనివర్సిటీ విద్యార్థులకు భారీ ఊరటనిస్తూ కీలక తీర్పు వెలువరించింది. బీసీఐ అధికార పరిధి కేవలం న్యాయవాదులుగా నమోదైన వారికి మాత్రమే పరిమితమని, విద్యార్థి దశలో ఉన్నవారికి ఇది వర్తించదని ధర్మాసనం తేల్చి చెప్పింది. నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను ఆహ్వానించడాన్ని వ్యతిరేకిస్తూ కొందరు విద్యార్థులు లేఖ రాశారు. ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించిన బీసీఐ ఛైర్మన్ మనన్ కుమార్ మిశ్రా, మూడు రోజుల్లోగా నివేదిక సమర్పించాలని నల్సార్ వైస్-ఛాన్సలర్‌ను ఆదేశించారు. అంతటితో ఆగకుండా, నల్సార్ 2026 బ్యాచ్‌కు చెందిన ఏ విద్యార్థినీ న్యాయవాదిగా నమోదు చేసుకోవద్దని దేశంలోని అన్ని రాష్ట్రాల బార్ కౌన్సిళ్లకు సర్క్యులర్ జారీ చేశారు. ఈ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు రావడంతో మనన్ కుమార్ మిశ్రా ఆ ఉత్తర్వులను ఉపసంహరించుకున్నారు.

# రోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై బీసీసీఐ క్లారిటీ..!



**రోహిత్ రిటైర్మెంట్ రూమర్స్‌పై బీసీసీఐ క్లారిటీ**
**రోహిత్ అద్భుతంగా ఆడుతున్నాడన్న సైకియా**
**వన్డే జట్టులో స్థానానికి తక్షణ ముప్పు లేదని సంకేతాలు**
**లార్డ్స్‌లో రోహిత్ సెంచరీతో మారిన సమీకరణాలు**
**బీసీసీఐ సమీక్ష అనంతరం సైకియా కీలక వ్యాఖ్యలు**

రోహిత్ శర్మ వన్డే భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు బీసీసీఐ చెక్ పెట్టింది. టీమిండియా మాజీ కెప్టెన్ అద్భుతంగా ఆడుతున్నాడని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పష్టం చేశారు. రోహిత్ భవిష్యత్తుపై అనవసరమైన ఊహాగానాలకు ఆజ్యం పోయొద్దని సూచించారు. దీంతో ప్రస్తుతానికి వన్డే జట్టులో రోహిత్ స్థానానికి ఎలాంటి ముప్పు లేదన్న సంకేతాలు వెలువడ్డాయి. గురువారం ముంబైలో జరిగిన బీసీసీఐ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం అనంతరం సైకియా ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశానికి హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్, టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్, కార్యదర్శి దేవజిత్ సైకియా హాజరయ్యారు. అయితే చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ సమావేశానికి రాలేదు. ఆయన పదవీకాలం అక్టోబర్‌లో ముగియనుంది. 39 ఏళ్ల రోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై కొంతకాలంగా వరుసగా వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా 2027 వన్డే ప్రపంచకప్ నాటికి అతడి వయసు 40కి చేరనుండటంతో భవిష్యత్తుపై చర్చ జరుగుతోంది. ఇటీవల ఇంగ్లండ్ పర్యటనలో లార్డ్స్ వన్డేనే రోహిత్‌కు చివరి మ్యాచ్ కావచ్చనే ప్రచారం కూడా జరిగింది. అయితే ఆ మ్యాచ్‌లో రోహిత్ అద్భుతమైన సెంచరీ సాధించాడు. భారత్ ఓడినప్పటికీ తన బ్యాట్‌తోనే విమర్శలకు సమాధానం ఇచ్చాడు. రోహిత్ కూడా తన కెరీర్‌పై వస్తున్న రూమర్స్‌పై గతంలో స్పందించాడు. బయట ఎలాంటి చర్చ జరిగినా తన దృష్టి మాత్రం మైదానంలో జట్టు విజయానికి సహకరించడంపైనే ఉంటుందని స్పష్టం చేశాడు.

ప్రస్తుతం బీసీసీఐ కూడా రోహిత్ అనుభవం, ప్రదర్శనలకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు సైకియా వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి. అయితే 2027 ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్ ఓపెనర్లను సిద్ధం చేసే ప్రక్రియ మాత్రం కొనసాగనుంది. యశస్వి జైస్వాల్ సహా ఇతర ఆటగాళ్లను సెలెక్టర్లు పరిశీలించే అవకాశం ఉంది.

# భారత్‌కు 2027 ఉమెన్స్ ఛాంపియన్స్ ట్రోఫీ

## శ్రీలంకకు రూ.188కోట్ల నష్టం

శ్రీలంక క్రికెట్‌కు ఐసీసీ భారీ షాక్ ఇచ్చింది. తొలిసారిగా నిర్వహించనున్న మహిళల ఛాంపియన్స్ ట్రోఫీ-2027 ఆతిథ్య హక్కులను శ్రీలంక నుంచి వెనక్కి తీసుకుంది. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌ను భారత్‌కు కేటాయిస్తున్నట్లు ఐసీసీ బోర్డు అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయంతో శ్రీలంక సుమారు 20 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 188కోట్లు) ఆదాయాన్ని కోల్పోనుంది. శ్రీలంక క్రికెట్ (ఎస్ఎల్‌సీ) పాలనా వ్యవహారాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ జోక్యమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణం. ఐసీసీ నిబంధనల ప్రకారం, క్రికెట్ బోర్డుకు ఎన్నికైన పాలకవర్గం ఉండాలి. కానీ, శ్రీలంకలో ప్రస్తుతం ప్రభుత్వంచే నియమించబడిన 'ట్రాన్స్‌ఫర్మేషన్ కమిటీ' బోర్డు వ్యవహారాలను పర్యవేక్షిస్తోంది. దీనిపై ఐసీసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆతిథ్య హక్కులను భారత్‌కు బదిలీ చేసింది. ఈ టోర్నమెంట్ 2027 ఫిబ్రవరి 14 నుంచి 28 వరకు ముంబై, వడోదర వేదికలుగా జరగనుంది. 'శ్రీలంక డైలీ మిర్రర్' కథనం ప్రకారం.. రాజకీయ జోక్యాన్ని పరిష్కరించుకుని, బోర్డు ఎన్నికలు నిర్వహించకపోతే ఆతిథ్య హక్కులను కోల్పోతారని ఐసీసీ కొన్ని నెలల క్రితమే శ్రీలంక క్రికెట్‌కు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసింది. అయితే, ఈ విషయాన్ని మధ్యంతర కమిటీ.. అక్కడి క్రీడా మంత్రిత్వ శాఖ లేదా అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే దృష్టికి తీసుకెళ్లలేదని ఆ కథనం పేర్కొంది. ఈ నిర్ణయం వల్ల పర్యాటకం, వాణిజ్య కార్యకలాపాల ద్వారా లభించే సుమారు 20 మిలియన్ డాలర్ల ఆదాయాన్ని శ్రీలంక కోల్పోనుందని అంచనా. లంక క్రికెట్‌లో ప్రభుత్వ జోక్యం కారణంగా ఆ దేశం మెగా టోర్నీలను కోల్పోవడం ఇది రెండోసారి. గతేడాది ఇదే కారణంతో 2024 పురుషుల అండర్-19 ప్రపంచకప్‌ను శ్రీలంక నుంచి దక్షిణాఫ్రికాకు ఐసీసీ తరలించింది. మూడేళ్ల వ్యవధిలో రెండు కీలకమైన ఐసీసీ ఈవెంట్‌లను కోల్పోవడం శ్రీలంక క్రికెట్‌కు పెద్ద ఎదురుదెబ్బగా విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం లంక క్రికెట్ బోర్డులో రాజ్యాంగ సంస్కరణలు, కొత్త ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించారు. ఇక, ఈ టోర్నమెంట్‌లో మొత్తం ఆరు జట్లు పాల్గొంటాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, భారత్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్లు ఇప్పటికే అర్హత సాధించాయి. ఆరో స్థానం కోసం ఐసీసీ ర్యాంకింగ్స్‌లో ఆరు, ఏడు స్థానాల్లో ఉన్న వెస్టిండీస్, శ్రీలంక పోటీ పడనున్నాయి. ఆతిథ్య హక్కులు కోల్పోయినప్పటికీ, ర్యాంకింగ్స్ ఆధారంగా అర్హత సాధిస్తే ఈ టోర్నీలో ఆడే అవకాశం శ్రీలంకకు ఉంటుంది.



# సెంచరీతో స్మృతి మంధాన రికార్డుల మోత..

## మహిళల క్రికెట్‌లో సరికొత్త చరిత్ర!

దుబాయ్ వేదికగా జరుగుతున్న మహిళల ఆసియా కప్ 2026లో భారత స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన సంచలనం సృష్టించింది. హాంకాంగ్‌తో జరిగిన గ్రూప్-ఏ మ్యాచ్‌లో అద్భుతమైన సెంచరీతో చెలరేగిన ఆమె, పలు రికార్డులను బద్దలు కొట్టింది. ఈ ఇన్నింగ్స్‌తో మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా స్మృతి సరికొత్త చరిత్ర లిఖించింది. ఇప్పటివరకు అగ్రస్థానంలో ఉన్న భారత లెజెండరీ క్రికెటర్ మిథాలీ రాజ్‌ను ఆమె అధిగమించింది. ఈ మ్యాచ్‌లో స్మృతి కేవలం 64 బంతుల్లో 14 ఫోర్లు, 7 భారీ సిక్సర్లతో 124 పరుగులు చేసింది. ఈ సెంచరీతో అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక శతకాలు నమోదు చేసిన మహిళా క్రికెటర్‌గా కూడా ఆమె రికార్డు సృష్టించింది. ఆమె విధ్వంసకర బ్యాటింగ్‌తో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 193 పరుగుల భారీ స్కోరు సాధించింది అంతకుముందు టాస్ గెలిచిన హాంకాంగ్ కెప్టెన్ నటాషా మైల్స్ ఫీల్డింగ్ ఎంచుకుంది. అయితే, ఆరంభం నుంచే స్మృతి మంధాన దూకుడుగా ఆడి స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. ఆమె అద్భుత ప్రదర్శనతో భారత జట్టు పటిష్ఠ స్థితిలో నిలిచింది.

# గంభీర్‌కు విశ్రాంతి.. ఆసియా గేమ్స్‌లో టీమిండియాను నడిపించేది ఈ దిగ్గజమే!




ఆసియా క్రీడల్లో భారత పురుషుల క్రికెట్ జట్టుకు మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ ప్రధాన కోచ్‌గా వ్యవహరించనున్నారు. ఐచి-నగోయా వేదికగా జరగనున్న ఆసియా గేమ్స్‌కు భారత బృందాన్ని కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. మొత్తం 768 మంది సభ్యులతో కూడిన భారత బృందంలో 503 మంది క్రీడాకారులు, 246 మంది అధికారులు, సహాయక సిబ్బంది, 19 మంది కంటింజెంట్ సిబ్బంది ఉన్నారు. ఆసియా గేమ్స్ సమయంలో రెగ్యులర్ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు విశ్రాంతి ఇవ్వనున్నారు. సెప్టెంబర్ 27 నుంచి వెస్టిండీస్‌తో భారత్ వైట్‌బాల్ సిరీస్ ప్రారంభం కానున్న నేపథ్యంలో గంభీర్‌కు విరామం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆయన స్థానంలో లక్ష్మణ్ భారత పురుషుల జట్టు బాధ్యతలు చేపట్టనున్నారు. లక్ష్మణ్‌కు సునీల్ జోషి, హృషీకేశ్ కనిత్కర్, శుభదీప్ ఘోష్ సహాయకులుగా వ్యవహరిస్తారు. మహిళల జట్టుకు అమోల్ ముజుందార్ హెడ్ కోచ్‌గా వ్యవహరించనున్నారు. ఇటీవలే జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌లోనూ లక్ష్మణ్ భారత జట్టుకు కోచ్‌గా వ్యవహరించారు. ఇంగ్లాండ్‌తో వైట్‌బాల్ సిరీస్ తర్వాత గంభీర్‌కు విశ్రాంతి ఇచ్చిన సమయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఆసియా గేమ్స్‌లో భారత పురుషుల, మహిళల జట్లు డిఫెండింగ్ ఛాంపియన్లుగా బరిలోకి దిగనున్నాయి. 2022 హాంగ్‌జౌ ఆసియా గేమ్స్‌లో రెండు జట్లు స్వర్ణ పతకాలు సాధించాయి. అప్పుడు పురుషుల జట్టుకు రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వం వహించగా.. మహిళల జట్టుకు హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యం వహించారు. మరోవైపు ఆసియా గేమ్స్‌లో క్రికెట్ జట్లకు వసతి ఏర్పాట్లపై ఆందోళనలు వ్యక్తమైన నేపథ్యంలో జపాన్ క్రికెట్ సంఘం సీఈవో నవోకి అలెక్స్ మియాజీ కీలక వివరణ ఇచ్చారు. గదుల కొరత ఉన్నప్పటికీ పాల్గొనే జట్లకు హోటల్ వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 3 వరకు టీ20 క్రికెట్ పోటీలు జరగనున్నాయి. జట్లు కోరుకుంటే తమకు నచ్చిన వసతిని స్వయంగా ఏర్పాటు చేసుకునే అవకాశం కూడా ఉందని మియాజీ చెప్పారు.

# బౌలింగ్ రనప్ కోసం 100 కి.మీ. పరుగు..

## గిన్నిస్ రికార్డుకు క్రికెటర్ సాహసం.. ఇదిగో వీడియో!

క్రికెట్‌లో ఒక బంతి వేయడానికి బౌలర్ తీసుకునే రనప్ ఎంత ఉంటుంది? కొన్ని అడుగులు లేదా మహా అయితే ఓ 20-30 గజాలు. కానీ, ఇంగ్లాండ్‌కు చెందిన ఓ క్రికెటర్ మాత్రం ప్రపంచ రికార్డు నెలకొల్పేందుకు ఏకంగా 100 కిలోమీటర్లు (62 మైళ్లు) పరుగెత్తాడు. సుదీర్ఘమైన బౌలింగ్ రనప్‌తో గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించేందుకు ఈ సాహసానికి పూనుకున్నాడు. సర్రేలోని వోర్ప్లెస్డన్‌కు చెందిన సామ్ బొడొవానో అనే క్రికెటర్ ఈ అరుదైన ఫీట్‌కు ప్రయత్నించాడు. శనివారం లండన్‌లోని ప్రఖ్యాత లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో తన పరుగును ప్రారంభించి, 14 గంటల పాటు నిరంతరాయంగా పరిగెత్తి ఆదివారం వోకింగ్‌లోని వ్యాలీ ఎండ్ క్రికెట్ క్లబ్‌కు చేరుకున్నాడు. అక్కడ తన తండ్రికి తొలి బంతి వేసి తన రికార్డు ప్రయత్నాన్ని ముగించాడు. ఈ సాహసం వెనుక ఒక మహత్తర కారణం కూడా ఉంది. రూత్ స్ట్రాస్ ఫౌండేషన్ అనే క్యాన్సర్ ఛారిటీ కోసం నిధులు సేకరించడమే ఈ పరుగు ముఖ్య ఉద్దేశం. ఈ ప్రయత్నం ద్వారా బొడొవానో దాదాపు 6,000 పౌండ్స్ (భారత కరెన్సీలో సుమారు రూ. 7.64 లక్షలు) సేకరించాడు. "చాలా అలసిపోయాను, రాత్రులు నిద్ర కూడా సరిగా లేదు. కానీ ఒక గొప్ప కారణం కోసం ఇదంతా చేశానన్న సంతృప్తి ఉంది" అని బొడొవానో తన అనుభవాన్ని పంచుకున్నాడు. ఈ రికార్డుకు అధికారిక గుర్తింపు లభించాలంటే కొన్ని కఠిన నిబంధనలు పాటించాలి. పరుగంతా పూర్తి క్రికెట్ దుస్తుల్లో, చేతిలో బంతి పట్టుకుని ఉండాలి. పరుగు ముగిశాక తప్పనిసరిగా ఒక మ్యాచ్ ఆడాలి. బొడొవానో ఈ నిబంధనలన్నింటినీ పాటించాడు. అయితే, ఈ రికార్డు ఇంకా అధికారికంగా నమోదు కాలేదు. బొడొవానో సమర్పించిన ఆధారాలను క్షుణ్ణంగా సమీక్షించి, ధ్రువీకరించడానికి సుమారు రెండు వారాల సమయం పడుతుందని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధి తెలిపారు. ఆ తర్వాతే అధికారికంగా రికార్డును గుర్తిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం అత్యంత పొడవైన బౌలింగ్ రనప్ (పురుషుల విభాగంలో) రికార్డు టామ్ డన్ పేరిట ఉంది. అతను 2024 ఆగస్టులో 24 కిలోమీటర్లు (15 మైళ్లు) పరిగెత్తి ఈ రికార్డు నెలకొల్పాడు. బొడొవానో ప్రయత్నం ప్రస్తుత రికార్డు కంటే దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ దూరం కావడం విశేషం.





# సినిమా చాలా ఎంటర్టైనింగ్‌గా కనిపిస్తోంది

## రోమాంచకంపై మహేశ్ బాబు వ్యాఖ్యలు






యువ హీరో సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ జంటగా నటించిన లెటేస్ట్ మూవీ 'రోమాంచకం'. వేణు గోపాల్ రెడ్డి రచన, దర్శకత్వం వహించిన ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా సమర్పకుడిగా వ్యవహరించారు. ప్రణయ్ రెడ్డి వంగా నిర్మించిన ఈ మూవీపై అనౌన్స్‌మెంట్ నుంచే యూత్‌లో ఆసక్తి ఏర్పడింది. ఇప్పటికే ప్రీమియర్స్ తర్వాత సినిమాకు సంబంధించిన టాక్ బయటకు వస్తుండగా.. సూపర్ స్టార్ మహేశ్ బాబు చేసిన ఓ పోస్టు ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 'రోమాంచకం'చూసిన అనంతరం మహేశ్ బాబు తన సోషల్ మీడియా ఖాతాలో స్పందించారు. సినిమా చాలా ఎంటర్టైనింగ్‌గా, ప్రామిసింగ్‌గా కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా, నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా సహా మూవీ టీం మొత్తానికి మహేశ్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రాజెక్ట్‌లో టీమ్ పెట్టిన ప్రేమ, ప్యాషన్, హార్డ్ వర్క్ స్పష్టంగా కనిపిస్తున్నాయని మహేశ్ ప్రశంసించారు. ఇంత కష్టపడి రూపొందించిన సినిమాకు తగిన ఫలితం తిరిగి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఒక యంగ్ టీమ్ చేసిన ప్రయత్నాన్ని సూపర్ స్టార్ ఈ స్థాయిలో ప్రశంసించడం సినిమాకు మంచి బూస్ట్‌గా మారింది. మహేశ్ బాబు చేసిన ఈ పోస్టుకు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కూడా స్పందించారు. తమ సినిమాను ప్రశంసిస్తూ, చిత్రబృందాన్ని ప్రోత్సహించినందుకు మహేశ్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. దీంతో వీరిద్దరి మధ్య జరిగిన ఈ సోషల్ మీడియా సంభాషణ కూడా అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. సుమంత్ ప్రభాస్, అనంతిక జంటగా నటించిన ఈ సినిమా రొమాంటిక్, కామెడీ అంశాలతో తెరకెక్కింది. సుమంత్ ప్రభాస్‌కు 'మేమ్ ఫేమస్' తర్వాత ఇది మరో కీలక చిత్రం కాగా.. అనంతిక ఇప్పటికే తన నటనతో ప్రేక్షకుల్లో గుర్తింపు తెచ్చుకుంది. వేణు గోపాల్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకు వాసుకి వైభవ్ సంగీతం అందించారు. ఇక సినిమాలో ఉపేంద్ర లిమయే, వెంకటేశ్ కాకుమాను, నరేంద్ర రవి, మణి ఏగుర్ల, సాయి సోహన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాపై మొదటి నుంచీ ఆసక్తిని పెంచాయి. ఈ సినిమాపై మహేష్ బాబు'ఎంటర్టైనింగ్ అండ్ ప్రామిసింగ్' అనే పాజిటివ్ కామెంట్ మూవీ మేకర్స్ కి మరింత ఉత్సాహాన్ని ఇచ్చింది. సూపర్ స్టార్ మహేశ్ బాబు ప్రశంసించిన 'రోమాంచకం' థియేటర్లలో ప్రేక్షకులను ఏ మేరకు మెప్పిస్తుందో, సుమంత్ ప్రభాస్-అనంతిక జోడీ ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి.

# 'యేషనాగుల' దుమ్మురేపుతోంది..

## యూట్యూబ్‌లో అదిరిపోయే రికార్డు!


నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్' సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. తాజాగా ఈ చిత్రంలోని రెండో పాట 'యేషనాగుల' మరో సంచలనం సృష్టించింది. విడుదలైన ఐదు రోజుల్లోనే 50 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించిన తొలి తెలుగు పాటగా రికార్డు సృష్టించిందని చిత్రబృందం ప్రకటించింది. 'యేషనాగుల' పాట ఆగస్టు 29న విడుదలైంది. తెలంగాణ జానపద బాణీకి ఆధునిక టచ్ జోడించిన ఈ పాటకు మంచి స్పందన వస్తోంది. పాట విడుదలైన కొద్దిరోజుల్లోనే యూట్యూబ్‌తో పాటు సోషల్ మీడియాలోనూ ట్రెండ్‌గా మారింది. నాని, కీర్తి సురేశ్ కనిపించే ఈ పాటకు అభిమానులు భారీగా స్పందిస్తున్నారు. 'యేషనాగుల' యూట్యూబ్ గ్లోబల్ చార్టుల్లో నంబర్ వన్ ట్రెండింగ్‌లో ఉందని 'ది ప్యారడైజ్' అధికారిక ఖాతా వెల్లడించింది. ఐదు రోజుల్లో 50 మిలియన్ల మార్క్‌ను దాటడం విశేషంగా మారింది. సోషల్ మీడియాలో ఈ పాటకు సంబంధించిన రీల్స్, డ్యాన్స్ వీడియోలు కూడా వైరల్ అవుతున్నాయి. పాటకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. కాసర్ల శ్యామ్ సాహిత్యం రాశారు. ప్రభా బంగారిగల్ల, అడ్డుల జంగిరెడ్డి పాడారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న 'ది ప్యారడైజ్'లో నాని కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ పాట విడుదల సమయంలో అనిరుధ్ రవిచందర్ డల్లాస్ కచేరీలో నాని వేదికపైకి వచ్చి సందడి చేయడం కూడా అభిమానుల్లో ఆసక్తిని పెంచింది.

# టాక్సిక్ ఇంగ్లీష్ వెర్షన్ రిలీజ్..



రాకింగ్ స్టార్ యష్ నటించిన టాక్సిక్ చిత్రం మిక్స్‌డ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద జర్నీని కొనసాగిస్తున్నది. ఈ చిత్రం కన్నడ, హిందీ భాషల్లో భారీ వసూళ్లను సాధిస్తున్నది. అయితే గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను తొలుత కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో రిలీజ్ చేశారు. అయితే ఇంగ్లీష్ వెర్షన్‌ను రిలీజ్ చేయకుండా నిర్ణయం తీసుకొన్నారు. అయితే దాదాపు రెండో వారంలో ఈ సినిమా ఇంగ్లీష్ వెర్షన్‌ను రిలీజ్ చేసేందుకు సిద్ధమయ్యారు. భారతీయ సినిమా రంగంలో అగ్రతారలు నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, హ్యూమా ఖురేషి, రుక్మిణి వసంత్ నటించిన ఈ సినిమాను దక్షిణాదిలో అగ్ర సినీ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్ బ్యానర్‌పై వెంకట్ నారాయణ కే నిర్మించారు. ఈ సినిమాను ఆగస్టు 26వ తేదీన ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేశారు. అయితే సాంకేతిక కారణాల వల్ల ఇంగ్లీష్ వెర్షన్ రిలీజ్‌ను వాయిదా వేశారు. టాక్సిక్ విషయానికి వస్తే.. ఈ సినిమాను ఒరిజినల్‌గా కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో షూట్ చేశారు. దానిని తమిళం, తెలుగు, మలయాళం, హిందీ భాషల్లోకి డబ్ చేసి విడుదల చేశారు. అయితే ఇంగ్లీష్ భాషలో రూపొందించిన ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాకపోవడంతో రిలీజ్ వాయిదా పడిందని చిత్ర యూనిట్ వెల్లడించింది. అయితే ఈ సినిమా ఇంగ్లీష్ వెర్షన్‌ను సెప్టెంబర్ 4వ తేదీన రిలీజ్ చేస్తున్నట్టు అధికారికంగా ప్రకటించారు. పరిమితమైన లోకేషన్లు అంటే.. ముంబై, ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, కొచ్చి, తిరువనంతపురం, ఇతర ప్రాంతాల్లో రిలీజ్ చేస్తున్నారు. అయితే ఈ సినిమా ఇంగ్లీష్ వెర్షన్‌కు రీ సెన్సార్ చేసినట్టు తెలిసింది. వాస్తవానికి ఈ సినిమా ఇండియన్ లాంగ్వేజ్ రన్ టైమ్ విషయానికి వస్తే.. ఈ చిత్రం నిడివి 3 గంటల 14 నిమిషాలు. అంటే.. 194 నిమిషాల రన్ టైమ్‌తో రిలీజ్ చేశారు. కానీ ఇంగ్లీష్ వెర్షన్ విషయానికి వస్తే.. భారీగా కోత పెట్టారు. ఇంగ్లీష్ వెర్షన్‌లో 17 నిమిషాల సన్నివేశాలను తొలగించారు. అంటే ఫైనల్ కట్ 2 గంటల 57 నిమిషాలు అంటే.. 177 నిమిషాల రన్ టైమ్‌తో విడుదల చేస్తున్నట్టు చిత్ర యూనిట్ తెలిపింది. ఇదిలా ఉండగా,భారతీయ భాషల్లో రిలీజైన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 300 కోట్లకుపైగా వసూళ్లను సాధించింది. ఇండియాలో 280 కోట్లకుపైగా గ్రాస్, 235 కోట్ల రూపాయల నెట్ వసూళ్లను సాధించింది. ఓవర్సీస్‌లో 42 కోట్ల రూపాయలు వసూలు చేసింది అని ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. ఈ సినిమా బ్రేక్ ఈవెన్ సాధించాలంటే.. ఇంకా భారీగా వందల కోట్లు రాబట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

# దుల్కర్ సల్మాన్ లక్కీ భాస్కర్ సీక్వెల్




మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్, డైరెక్టర్ వెంకీ అట్లూరి కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ 'లక్కీ భాస్కర్' . ఓ సాధారణ బ్యాంక్ ఉద్యోగి మనీ లాండరింగ్, హవాలా ద్వారా ఎలా కోటీశ్వరుడిగా మారారు? తనను స్కామ్‌లో ఇరికించాలనుకున్న వారినే ఎలా ఇరికించి దేశం దాటేశారు? అనేదే ప్రధానాంశంగా సినిమా రూపొందించారు. ఈ మూవీ క్లైమాక్స్‌లోనే సీక్వెల్ ఉంటుందనే హింట్ ఇచ్చారు. త్వరలోనే లక్కీ భాస్కర్ సీక్వెల్ ఉ ంటుందని క్లారిటీ ఇచ్చారు డైరెక్టర్ వెంకీ అట్లూరి. 'చాలా మంది లక్కీభాస్కర్ 2 ఎప్పుడు అని అడుగుతున్నారు. సీక్వెల్ మరింత పవర్ ఫుల్ స్టోరీతో రాబోతోంది.' అని చెప్పారు. దుల్కర్ సల్మాన్ సైతం లక్కీ భాస్కర్ సీక్వెల్ కోసం తాను కూడా వెయిట్ చేస్తున్నట్లు చెప్పారు. అంతకు ముందు తాను ఏ మూవీ ఈవెంట్స్‌కు వటటళ్లినా లక్కీ భాస్కర్ సీక్వెల్ కోసం వెళ్లానని... ప్రతీ ఒక్కరికీ ఆ స్టోరీ బాగా కనెక్ట్ అయ్యిందని తెలిపారు. ఫస్ట్ పార్ట్‌లో 100 కోట్ల స్కామ్‌కు పాల్పడిన వ్యక్తిగా హర్షద్ మెహతా రోల్‌ను ఇంట్రడ్యూస్ చేశారు. ఫేక్ బీఆర్స్‌తో బ్యాంక్ నగదును స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేసి భారీ కుంభకోణానికి పాల్పడిన తీరును చూపించారు. అయితే, ఆయన ఎవరు అనేది రివీల్ చేయలేదు. సీక్వెల్‌లో హర్షద్ మెహతా బ్యాగ్రౌండ్‌తో పాటు సీబీఐ ఎంక్వైరీ, భారీ స్కామ్ నుంచి తప్పించుకున్న లక్కీ భాస్కర్ మళ్లీ ఇండియాకి తిరిగివచ్చాడా? ఆ తర్వాత ఏం జరిగింది? అనేదే చూపించనున్నట్లు అర్థమవుతోంది. ఫస్ట్ పార్ట్ క్లైమాక్స్‌లో సూపర్ హింట్ ఇస్తూనే సీక్వెల్ స్టోరీపైనా క్లారిటీ ఇచ్చారు. ఫస్ట్ పార్ట్‌లో దుల్కర్ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించారు. సాయి కుమార్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ అందించారు. సీక్వెల్‌లో మరిన్ని రోల్స్ యాడ్ కానున్నట్లు సమాచారం.

# దీపికను వెనక్కి నెట్టి.. దేశంలోనే నంబర్ 1 హీరోయిన్‌గా నిలిచిన రష్మిక మందన్న

భారత చలనచిత్ర పరిశ్రమలో సరికొత్త అధ్యాయం మొదలైంది. కన్నడ చిత్రసీమ నుంచి ప్రయాణం మొదలుపెట్టి పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగిన రష్మిక మందన్న, తాజాగా దేశంలోనే నంబర్ 1 హీరోయిన్‌గా నిలిచారు. ఇటీవల వెలువడిన జాతీయ స్థాయి పాప్యులారిటీ ర్యాంకింగ్‌లో, బాలీవుడ్ అగ్ర కథానాయిక దీపిక పదుకొణెను వెనక్కి నెట్టి రష్మిక ఈ ఘనత సాధించినట్లు తెలుస్తోంది. ఇది ఆమె కెరీర్‌లో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తోంది. 'పుష్ప: ది రైజ్' చిత్రంలో ఆమె పోషించిన శ్రీవల్లి పాత్ర దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించి, ఆమెకు పాన్ ఇండియా స్థాయిలో భారీ బ్రేక్ ఇచ్చింది. ఆ తర్వాత వచ్చిన 'యానిమల్' సినిమాతో హిందీ ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. ఇటీవల విడుదలైన 'పుష్ప 2: ది రూల్' ఆమె మాస్ ఇమేజ్‌ను, క్రేజ్‌ను శిఖర స్థాయికి చేర్చింది. దీంతో పాటు 'ఛావా', 'కుబేర' వంటి విభిన్న భాషల చిత్రాలతో తన నటనను, ఉనికిని అన్ని పరిశ్రమలలోనూ బలంగా చాటుకున్నారు. రష్మిక విజయం కేవలం గత చిత్రాలకే పరిమితం కాలేదు. భవిష్యత్తులోనూ ఆమె డైరీ అగ్రశ్రేణి ప్రాజెక్టులతో నిండిపోయింది. రాబోయే అక్టోబర్ 16న విజయ్ దేవరకొండతో కలిసి నటిస్తున్న 'రణబాలి' విడుదల కానుండగా, నవంబర్ 27న 'మైసా' ప్రేక్షకుల ముందుకు రానుంది. వీటితో పాటు 'రాకా', 'పుష్ప 3', 'యానిమల్ పార్క్' వంటి భారీ బడ్జెట్ చిత్రాలు కూడా ఆమె ఖాతాలో ఉన్నాయి. ఈ ప్రాజెక్టులన్నీ ఆమెను దేశంలోనే అత్యంత బిజీగా ఉన్న నటీమణులలో ఒకరిగా నిలబెట్టాయి. రష్మిక అగ్రస్థానానికి చేరడం అనేది భారతీయ సినిమాలో మారుతున్న సమీకరణాలకు నిదర్శనం. ప్రాంతీయ భాషా చిత్రాల సరిహద్దులు చెరిగిపోయి, ప్రతిభ ఉన్న నటీనటులకు దేశవ్యాప్తంగా ఆదరణ లభిస్తోందనడానికి ఆమె విజయమే ఒక ఉదాహరణ. దీపిక పదుకొణె ఇప్పటికీ ఒక ఐకాన్‌గా కొనసాగుతున్నప్పటికీ, పలు భాషల్లో వరుస విజయాలు సాధించి, పాన్ ఇండియా స్టార్‌డమ్‌కు కొత్త నమూనాను సృష్టించారు రష్మిక. ఆమె ప్రయాణం ఆధునిక స్టార్‌డమ్ భాషకు అతీతమని స్పష్టం చేస్తోంది.

PRINTED, PUBLISHED & OWNED By Rolla Raghunath Reddy, PRINTED at Teja Cards & Stationery (Printing & Stationery Supplyers) #78-1-26, Thunnuguntla Vari Street Lalapeta, Guntur - 522001.
EDITOR : Rolla Raghunath Reddy, #4-6-13, Library Road, Koritipadu 1st Lane, Near RCM School, Chandramoulinagar Guntur - 522007. Andhra Pradesh. E-mail: bharathprathinidhi@gmail.com Phone No: 8121214342